ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
కొత్తమార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో వున్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి

ఆంధ్రపత్రిక

301680

Regd. No. M 1118

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 50 సంచిక 43

మంగళవారం 14-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

వర్ణవిద్వేషసంక్షుభితమైనఅలబామాకుఅమెరికన్ ఫెడరల్ సేన తరలింపు

బర్మింగ్‌హాం అల్లర్లు అరికట్టేందుకు అధ్యక్షుడు శ్రీ కెనెడీ సంకల్పం

రాజ్యాంగాన్ని కాపాడి నీగ్రోల హక్కులు రక్షించడానికి తీవ్ర చర్య



బర్మింగ్‌హామ్ (అలబామా) మే 13:

అమెరికాలోని అలబామా రాష్ట్రానికిచెందిన బర్మింగ్‌హాం పట్టణంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయంసాగిన అల్లర్లు సాగకుండా అరికట్టడానికిగాను అధ్యక్షుడు శ్రీ కెనెడీ ఉత్తర్వులను అనుసరించి ఫెడరల్ సేనలు ఇక్కడకు చేరుకున్నాయి.

ఈ సేనలు ఇప్పుడు ఇక్కడికి దక్షిణంగా 80 మైళ్ల దూరంలోవున్న మాక్స్‌వెల్ విమానాశ్రయంలోను, తూర్పుగా 55 మైళ్లదూరం మేక్కెల్లాన్ విమానాశ్రయంలోను విడిసి వున్నాయి.

అలబామారాష్ట్రం సరిహద్దులో మరికొన్ని ఫెడరల్ సైన్యాలు మోహరింపబడివున్నాయి. "దేశం రాజధానిని, ధర్మాన్ని రక్షించడానికి, ప్రజలమానప్రాణాలను రక్షించడానికి ఏమిచేయడానికైనా ఈ సైన్యాలు సిద్ధంగా వున్నట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ తమ ఉత్తర్వులో పేర్కొన్నారు.

శ్రీ కెనెడీ తన సోదరుడు, అటార్నీ జనరలు అయిన శ్రీ రాబర్ట్ కెనెడీతో తలోచించి ఈ చర్యకు ఉపక్రమించారు. అమెరికా వ్యాయశాఖ ప్రధానోద్యోగి శ్రీ బర్క్‌మార్షల్‌ను గూడా బర్మింగ్‌హాం పంపించారు. గతవారంలో ఇక్కడ నీగ్రోలకు, శ్వేత తెగవారికి ఈయన మధ్యవుండే ఒప్పందాన్నికుదిర్చారు.

అమెరికా అధ్యక్షుడు అలబామాకు సైన్యాన్ని పంపాలన్న నిర్ణయాన్ని చేసినప్పుడు అమెరికా రక్షణమంత్రి, అమెరికా సైనికాధికార వర్గం ప్రధానాధికారిగూడా "జాయింట్‌చీఫ్‌స్" లోనే వున్నారు.

జరిగిన 8 నెలల్లో శ్రీ కెనెడీ ఇట్టి నిర్ణయానికి రావడం ఇది రెండోసారి. మొదటిసారి మిసిసిపీ విశ్వవిద్యాలయంలో శ్రీ జేమ్స్ మెరెడిత్ అనే నీగ్రో విద్యార్థికి ప్రవేశం కల్పించవలసివచ్చిన సందర్భంలో గూడా శ్రీ కెనెడీ ఇట్టి నిర్ణయానే చేసుకోవలసి వచ్చింది.

అధ్యక్షుని ఉత్తరువు

అలబామా రాష్ట్రంలో నీగ్రోశ్వేతజాతుల సంఘర్షణలో అల్లకల్లోలంగా తయారైన బర్మింగ్‌హామ్ పరిసరాలకు సేనలను తరలించవలసినదిగా ఉత్తరువు చేసినట్టు అధ్యక్షుడు కెనెడీ రాత్రి ఒకప్రకటన చేశారు.

ఈ దక్షిణాది నగరపు పరిస్థితిపై తన సోదరుడైన అటార్నీజనరల్ రాబర్ట్ కెనెడీతో సంప్రదించామీదట ఆయన ఈ ప్రకటన చేశారు

అలబామా జాతీయరక్షక పటాలం (మేషనల్ గార్డ్) పైనికులను, అవసరమైతే వక్కనివిలిచి ఉపయోగించవలసినదిగా ఆదేశించానని విలేకరుల గోష్ఠిలో ఒకప్రకటన చదువుతూ అధ్యక్షుడు పేర్కొన్నారు.

పౌర హక్కుల అసిస్టెంట్ అటార్నీ జనరల్ శ్రీ బర్క్ మార్షల్‌ను, స్థానిక పౌరులతో సంప్రదింపులు జరుపటానికి తిరిగి బర్మింగ్‌హామ్ వెళ్లవలసినదిగా గూడా ఆయన ఉత్తరు వుచేశారు.

బర్మింగ్‌హామ్ నీగ్రోలకు, శ్వేత జాతి వ్యాపారుల మధ్య ఒక ఒప్పందం కుదర్చటంలో శ్రీ బర్క్ తోడ్పడి ఉన్నారు. అయితే యీ ఒప్పందం ఎంతోకాలం నిలవలేదు.

బర్మింగ్‌హామ్‌లో చెలరేగిన ఉద్రిక్తపరిస్థితిలో ఏపని, చేయటానికైనా ప్రభుత్వం సిద్ధంగా వున్నదని అధ్యక్షుడు నొక్కిచెప్పారు.

"క్రింద శనివారంవాడు బర్మింగ్‌హామ్‌లో చెలరేగిన సంఘటనలు వాకెంతో ఆందోళన కలిగించాయి" అన్నారు.

నమ్మైక్యతకోసం కృషిసాగిస్తున్న నీగ్రో నాయకుడు డా మార్టిన్ లూథర్‌కింగ్ సోదరుని గృహాన్ని ఒక హోటల్‌ను బాంబులువేసి ధ్వంసంచేసిన సంఘటనమగూడా ఆయన ప్రస్తావించారు.

కొంతభద్రత సంరక్షణకు ఏమిచేయాలో అదంతా ఈ ప్రభుత్వం చేస్తుంది. అని శ్రీ కెనెడీ నొక్కిచెప్పారు.

తమ వాయకులు క్రిందటివారం కుదుర్చుకొన్న ఒప్పందానికి అనుగుణంగా వ్యవహరించవలసినదిగా బర్మింగ్‌హాంపౌరులకు అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు.

శనివారంరాత్రి జరిగిన సంఘటనలను ఏ పర్యవసానాలూ పునరావృతం చేయరాదు అన్నారు.

చట్టరీత్యాను, రాజ్యాంగరీత్యాను తన విధాయక ధర్మాలను నిర్వర్తించటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని స్పష్టంచేయుట తనే తనీ ప్రాథమికచర్యలను జారీచేసిఉన్నానని ఆయన చెప్పారు.

అధ్యక్షుడు ఇప్పుడు బర్మింగ్‌హామ్‌కు పైవాళ్లను తరలించటం, 1962 సెప్టెంబర్ ఆఖరున జేమ్స్ మెరెడిత్ అనే నీగ్రోవిద్యార్థికి మిసిసిపీ విశ్వవిద్యాలయంలో ప్రవేశం కల్పించటానికి తీసుకున్న [illegible] నగరపు

అలబామాలో కొత్త అల్లర్లు: నీగ్రో చర్చిపై కాల్పులు

అధ్యక్షుడు యీ గోష్ఠిలో ఒకచెంత ప్రసంగిస్తూ ఉండగానే అలబామాలో కొత్త అల్లర్లు, చెలరేగిన వార్తలు తెలియవస్తాయి. బర్మింగ్‌హామ్‌కు తూర్పుగా 6 మైళ్ల దూరంలోఉన్న అనిస్టన్ అనేచోట ఒకనీగ్రో చర్చి, రెండు నీగ్రోగృహాల తుపాకిగుండ్లకు గురి అయినట్లు పోలీసులు తెలియజేశారు.

ఈ కాల్పుల్లో ఎవరూ గాయపడలేదనీ, ఆ కాల్పులకు కారకులైన ముగ్గురు శ్వేతజాతీయులకోసం అన్వేషణ జరుపుతున్నామనీ పోలీసులు వర్తమానం పంపారు. మొత్తం 26 సార్లు కాల్పులు జరిగినట్టు లేరు తెలియజేశారు.

సైన్యాల తరలింపు

అలబామాకు వెలుపలగల స్థావరాలను సైన్యాలు సాగిపోవటం ఆపివేసే ప్రారంభమైందని వైట్‌హౌస్ ఉద్యోగులు వెల్లడించారు.

బర్మింగ్ హామ్‌లో అల్లర్ల ప్రజ్వలన తొలి వార్తలు

బర్మింగ్‌హామ్ (అలబామా) మే 12

ఇక్కడి ఒక నీగ్రో హోటల్‌మీద ఒకనీగ్రో దాన్నైస్టుమంత్రి ఇంటిమీద శ్వేత విద్వేషవాదులు వాంబులు గిరవాటు వేయటంతో నిన్న మళ్లీ అల్లర్లు ప్రజ్వరిల్లాయి. వేలకొలది నీగ్రోలు తెల్లవారేవరకు దాడులు సాగిస్తూనే ఉన్నారు.

[illegible] గాయపడ్డ దాదాపు 50 [illegible]

బొకారోకు కాశ్మీర్ సమస్యకు ముడి

అమెరికా అధ్యక్షుని వైఖరిపై ఢిల్లీ వర్గాలలో వ్యాఖ్యానం

సహాయం చేయకుండా పరిష్కారాన్ని కోరడం భావ్యం కాదనుకుంటున్నారట

న్యూఢిల్లీ, మే 13: బొకారోకు, కాశ్మీర్ సమస్యకు ముడిపెట్టి, ఈ బొకారోకర్మాగారానికి సహాయం చేస్తే, కాశ్మీర్ సమస్య తేలిగ్గా పరిష్కారం అవుతుందనే వైఖరిని ఇక నుంచి అమెరికన్ ప్రభుత్వం, కాంగ్రెస్ చేత ఈ సహాయాన్ని ఆమోదింప జేయడానికి, అనుసరించగలదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

భారత్‌కు తగినంత ఆర్థికసహాయం చేయకుండా కాశ్మీర్ వివాదం పరిష్కారానికి అంగీకరించవలసిందిగా కోరడం ఉచితంగా ఉండదని, భారత్‌కు పెద్దఎత్తున ఆర్థికసహాయం చేస్తే బొకారో కార్మాగారంతో సహా—అప్పుడు ఈ కాశ్మీర్‌సమస్య పరిష్కారానికి అవసరైన పరిస్థితులు ఏర్పడగలవని కెనెడీ ప్రభుత్వం

స్వాతంత్ర్యం వచ్చింది
మనకేమని
అనుకోకండి
సర్వశక్తులనూ
వినియోగించి
దానిని రక్షించుకోండి

మందిని అప్పుతీర్చేస్తారు.

ఒక నీగ్రోవాడకు నిప్పుపెట్టారు. దుకాణాలు దోచారు. పోలీస్‌కార్లు, అగ్నిమాపకపు ఇంజన్ల అద్దపు పలకలు రాళ్ల దెబ్బలకు తునాతునకలై పోయాయి.

ఒక సందర్భంలో నీగ్రోలను శ్వేతజాతులను చెదరగొట్టటానికి బాష్పవాయువు ప్రయోగించబడ్డది. ఈ గుంపులు చేరిన హోటలు భవనం, వైద్యశాల కోసం పాటుపడుతున్న నీగ్రో నాయకుడు డా, మార్టిన్ లూథర్‌కింగ్‌కు ప్రధాన కార్యాలయంగా ఉపయోగింపబడుతున్నది.

డా. కింగ్ సోదరుని యిల్లు రెండుసారి జరిగిన తుపాకిగుండ్ల నేర్పులో దాదాపు నేలమట్టమైపోయింది.

ఈ అల్లర్లన్నీ దక్షిణాదిలోని యీ సారి క్రామిక నగరం 'ముట్టడింపబడిన నగరం

కాంగ్రెస్ (అమెరికా పార్లమెంటు) ముందు వాదించగలదని వీరు అంటున్నారు.

బొకారో విషయంలో శ్రీ కెనెడీ చేపట్టిన వైఖరిని ఇక్కడ అంతా హర్షిస్తున్నారు. ఇది శ్రీ కెనెడీ చేసుకున్న పెద్ద రాజకీయ నిర్ణయం అంటున్నారు. భారతదేశంలో మంత్రులు మగ్గిచుకొని అమెరికా విదేశాంగమంత్రి ఇంటికి చేరుకొని, శ్రీ కెనెడీతో మంతనాలు జరిపిన అనంతరం శ్రీ కెనెడీ ఈ ప్రకటన వెలువడటం గమనించతగిన అంశంగా గూడా వీరు పేర్కొంటున్నారు.

ఆర్థిక కాశ్మీర్ విషయంలో పాశ్చాత్య రాజ్యాల వైఖరిని విమర్శిస్తూ శ్రీ నెహ్రూ శ్రీ కెనెడీకి ఒక ఉత్తరం వ్రాశారని, ఆ ఉత్తరమే అమెరికా అధికారులలో ఈ విధమైన మార్పు వచ్చివుంటుందనిగూడా భావించబడుతున్నది. భారతదేశానికి అమెరికా చేయగల సహాయలక్షణం ఏమో తెలియజెప్పకుండా కాశ్మీర్‌పై పరిష్కారాన్ని ఒప్పుకోవలసిందని భారత్‌ను బలవంతపెట్టడం భావ్యంకాదని అమెరికా అధికారులు తెల్పుకొని వుండవచ్చునని గూడా ఇక్కడివారు భావిస్తున్నారు.

దీనికితోడు ఈ కర్మాగారాన్ని అమెరికా కట్టి ఇవ్వనిపక్షంలో, రష్యా సహాయాన్ని భారత్ పొందగలదన్న సూచనలుగూడా కట్టిన్నట్టయితే, అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్ చేత ఈ కర్మాగారానికి సహాయాన్ని విధిగా అయినా ఒప్పించాలని పట్టుదలతో వస్తున్నట్లుగూడా తెలియవస్తున్నది. (ఐ. పి.)

జాతీయ శ్రేయస్సుకోసంఇతరపక్షాలతో కలిసి పనిచేయడానికి ఆక్షేపణలేదు

వరంగల్లుజిల్లా పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కులతత్వప్రమాదంపై కేంద్రమంత్రి రఘురామయ్య హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేకరి) వరంగల్లు, మే 12:

"ప్రస్తుతము ఏర్పడిన జాతీయవిపత్తు ఒక్క కాంగ్రెసుకు సంబంధించినదేగాదని సర్వప్రజానీకమును సమీకరించవలసిన బాధ్యత కాంగ్రెసువారిపైవున్నదని కాంగ్రెసు అగ్రనాయకులు శ్రీ దామోదరం సంజీవయ్య చెప్పారు. చైనా దురాక్రమణను ఎదుర్కొనుటకు అన్నిపక్షాలు కలిసి పనిచేయాలని కాంగ్రెసు వాంఛించి ఒకే వేదికనుండి మాట్లాడటానికి ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తూవుండగా ఆ పెద్దమనుష్యులు కాంగ్రెసు సిద్ధాంతాలను దయ్యాపట్టటకు పూనుకున్నందుకు కాంగ్రెసు అధ్యక్షులు విచారం వెలిబుచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఒక రోజు పర్యటనకు ఇక్కడికి వచ్చినప్పుడు తరిగిత్మకమైన వరంగల్లు జిల్లాప్రజలు వారికి అపూర్వమైన స్వాగతమిచ్చారు. వరంగల్లులోజరిగి బ్రహ్మాండమైనసభలో సభ అయిదువేలమంది శ్రీ సంజీవయ్య మాట్లాడారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ తాము కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకుమధ్య అనుసంధాన కర్తలుగా భావించుకోవాలని, కాంగ్రెసు కార్యక్రమం సిద్ధాంతాలను అవగాహనము చేసుకొని కాంగ్రెసు సందేశాన్ని ప్రజలలో వ్యాపింప చేయాలని శ్రీ సంజీవయ్య కార్యకర్తలను ఉద్బోధించారు.

చైనాదురాక్రమణ ప్రారంభించిన వెంటనే ఆత్యవసర పరిస్థితిలో కాంగ్రెసువాదుల కర్తవ్యమును వివరిస్తూ కాంగ్రెసు కార్యనిర్వహణ కార్యక్రమం తయారుచేసినట్టు వెల్లడించి శ్రీ సంజీవయ్య ఇంకా ఇలాఅన్నారు: "ప్రస్తుతము ఏర్పడిన విషమపరిస్థితి కాంగ్రెసు ఒక్కదానికే సంబంధించినదికాదు. ఇదిఒక జాతీయవిపత్తు. సర్వప్రజానీకమును సమీకరించవలసిన బాధ్యత కాంగ్రెసు వారిపైన వుంది. దురాక్రమణను ఎదుర్కొనుటకు అన్నిపక్షాలు కలిసి పనిచేయాలని వాంఛించి ఒకే వేదికపైకి రావలసిందిగా ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తూవుంటే ఆ పెద్దమనుష్యులు కాంగ్రెసు సిద్ధాంతాలను దయ్యాపట్టటకు దిగారు. అందువలన కాంగ్రెసు కార్యవర్గము ప్రతిపక్షాలతో కాంగ్రెసువారి పాత్రను పరిమితము చేయవలసి వచ్చింది. ఇతరపార్టీల విమర్శకు దిగకుండా జాతీయ కార్యక్రమాలకు కట్టుబడి వుండుటకు అంగీకరిస్తే ప్రతిపక్షాలతో కలిసి పనిచేయడానికి కాంగ్రెసుకు ఆక్షేపణలేదు.

జాతీయ సమైక్యతను విచ్ఛిన్నము చేయుటకు యత్నించే పంచమాంగదళమును కాంగ్రెసువాదులు ఒక కంట కనిపెట్టి వుండాలి."

జాతీయ సమగ్రతకు ఉదారముగా విరాళాలు ఇచ్చినందుకు ప్రజానీకమును శ్రీ సంజీవయ్య అభినందించారు. విరాళాలలోను పుత్రత్రిత్రి అధికముచేయుటకు కృషిచేసి నోడడం అనేదిగా విజ్ఞప్తిచేశారు. కాంగ్రెసు కార్యకర్తలు ఇతరులకు మార్గదర్శకముగానడవి, ఆదర్శప్రజాసేవకు అంకితంచేసుకోవాలని చెప్పారు.

కార్యకర్తల సమావేశానంతరము ప్రత్యేకముగా కట్టి అలంకరించబడిన రథములో కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపు జరిగింది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతము చెప్పారు. జిల్లా సమస్యలను విశదముచేస్తూ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి మాట్లాడారు.

నగర కాంగ్రెసు సంఘంవారి ఆహ్వానసంఘం ఏర్పాటుచేసిన ఈ బ్రహ్మాండమైన ఊరేగింపును ప్రజలు ఇరువైపుల బారులు తీరి నిలబడి తిలకించారు. వరంగల్లు నగరచరిత్రలో అపూర్వమైన ఊరేగింపు జరిగిందని కీర్తింపదలచి శ్రీ టి. ఎస్. బూర్గ నాయకత్వము ఆహ్వానసంఘము, శ్రీయుతులు బి. రంగనాయకులు, ఆరేళ్ల బుచ్చయ్య, ఎ. సత్యనారాయణ పోటీపడి పనిచేశారు.

కాంగ్రెసు అధ్యక్షుని వరంగల్లుజిల్లా పర్యటన పెండ్యాలలో బహిరంగసభతో ప్రారంభమైంది. ఈ గ్రామప్రజలు పాలిమేరలో కాంగ్రెసు అధ్యక్షులకి స్వాగతముచెప్పి మేళతాళాలతో, సంగీత వాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు. అనేకసంస్థలవక్కాన స్వాగత పత్రాలను సమర్పించారు. శ్రీ కొండా లక్ష్మణ్ సభకు అధ్యక్షత వహించారు. దేశానికి, రాష్ట్రానికి శ్రీ సంజీవయ్య చేసినసేవను ప్రశంసిస్తూ తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ వి. బి. రాజు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పర్యటనలలో శ్రీ సంజీవయ్యగారు పేద ప్రజానీకానికి మకుటంలేని రాజుగా పరిగణ అయిందని కేంద్ర రక్షణ పుత్రత్రి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య పైసభలో మాట్లాడుతూ చెప్పారు.

ఆయన ఇలా అన్నారు: "ముఖ్యమంత్రిచూసే చెప్పవచ్చు. సంజీవయ్యను చూడగానే ఒక విధమైన ఉత్సాహం కలుగుతుంది. శ్రీ సంజీవయ్య రష్ట్రానికి పదిలి వెళ్లి వచ్చేతరువాత తమ సమస్యలను చూచేందుకే లేరని వేలకొలది ప్రజలు అనుకొంటున్నారు. ప్రజాసమ్యం అంటే ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వము తమ ప్రభుత్వముగా భావించే విధముగా వుండాలి. ఏదో ఒక విధముగా వుండాలి. ఏదో ఒక కులానికి చెందినదనే భావము కలగకూడదు. కులతత్వం ప్రజాస్వామ్యానికి బద్ధశత్రువు. దానిని తిరస్కరించాలి. రోజులు మారాయి. అనేకకారణములోనే ఈ దేశములో కులతత్వము నశించగలదు. ఈ నిర్మూలనా కార్యక్రమమును త్వరితము చేయవలసి దిగా కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి చేస్తున్నాను."

సంజీవయ్య జిందాబాద్ అన్న నినాదాలు మిన్నుముట్టుతుండగా కాంగ్రెసు అధ్యక్షుడు ఉపన్యసిస్తూ జాతీయ పునర్నిర్మాణము, పంచాయతీ రాజ్యస్థాపనలో మనము నిమగ్నమై వుండగా చైనా దుర్మార్గముగా, దొంగచాటుగా వెన్నుపోటు పొడిచిందని చెప్పారు. టిబెట్ లాంటి సమస్యలోను, ఐక్యరాజ్య సమితిలోను, చైనాను గుర్తించుటలోను చైనాకు భారతదేశముచేసిన మేళ్లను ఆయన వివరించారు. స్వాతంత్ర్యము వచ్చినతరువాత భారతదేశము సాధించిన అభివృద్ధినిచూచి కన్నుగుట్టి చైనా ఈ దుర్మార్గానికి పడగట్టిందని, చైనా స్వార్థబుద్ధి, కాష్టంతో ఆరుటకోసంకాదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

43 కోట్ల ప్రజానీకము ఒక్కమనిషివలె నిలబడి చైనావారిని తరిమివేయాలనే కృతనిశ్చయాన్ని ప్రదర్శించినందుకు శ్రీ సంజీవయ్య తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్, కాంగ్రెసు అధ్యక్షులు సంజీవయ్య, రక్షణ పుత్రత్రిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్య ఆంధ్ర అభివృద్ధికి ఆంధ్ర నాయకులు దేశాభివృద్ధికి, ఆంధ్ర నాయకులు అభివృద్ధికి కృషిచేయగలరని చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త రఘురామయ్య ఫాయింపేట కావుకొండ మరికొన్ని రోడ్డుప్రక్కల గ్రామాలలో ఉపన్యసించారు.

ఫాయింపేటలో రెండువేలమంది గ్రామస్థులు మధ్యాహ్నం ఒంటిగంట రెండుగంటల మధ్య మండుటెండలో కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగించారు. పుత్రత్రిని అధికముచేసి జాతీయరక్షణకు తోడ్పడవలసింది శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యలు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ రఘురామయ్య ఓరుగల్లు ఔన్నత్యమును, ఓరుగల్లు సామ్రాజ్య పతన కారణములను వివరించారు.

ప్రజాస్వామ్యానికి పునాది జాతీయ సమైక్యతయేనని చెప్పి శ్రీ రఘురామయ్య కుల, మత, ప్రాంతీయ భావాలను నిరసించారు.

సభలో ఎక్కువమంది స్త్రీలు పాల్గొనటము చూచి శ్రీ సంజీవయ్య సంతోషము చెంది. స్త్రీలకు సమానస్థానము ఇవ్వవలసిందిగా పురుషులకు విజ్ఞప్తిచేశారు. త్యాగాలకు సిద్ధమయ్యే ప్రజలున్న ఏ దేశాన్ని ప్రపంచములోని ఏ శక్తీ లొంగదీయలేదని చెప్పారు.

సరిహద్దు పోరాటములో వీర మరణము చెందిన సందలాది జవానులకు శ్రద్ధాంజలి ఘటించి వారిని వర్ణవిధాల ఆదుకోవ సిందిగా శ్రీ సంజీవయ్య ప్రజలను అర్థించారు.

ఫెడరల్ సేనలు తరలింపు

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఆఫ్‌గనిస్థాన్, ఇరాన్‌లలో పర్యటనకు బయలుదేరేముందు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ పాలంవద్ద వీడ్కోలు ఇస్తున్న దృశ్యం.

త్రిపతీయ ప్రణాళిక తర్వాతగూడా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తికొరతే

కేంద్ర జలవిద్యుత్ శాఖ సర్వేబృందం నివేదిక

ఢిల్లీ, మే 13

మహాదన ప్రణాళిక అనంతరంగూడా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కొరత తప్పదని కేంద్ర జలవిద్యుత్ శాఖ తాలూకు విద్యుత్ సర్వే బృందంవారు తమ నివేదికలో పేర్కొన్నారు.

ఈ కొరత 35 మెగావాట్లదాకా వుండవచ్చునని, 1961–62 లో 228.2 మెగావాట్లుగావున్న విద్యుదుత్పత్తి 1965 66 నాటికి 609 5 మెగావాట్లకు పెరిగినా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కొరత అని పర్యవసిస్తుందని ఈ సర్వే బృందంవారు తెలియజేస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో 8 రాష్ట్రాలు విద్యుచ్ఛక్తి కొరతతో బాధ పడుతున్నాయి. అవి (1) ఆంధ్రప్రదేశ్ (2) అస్సాం (3) బీహారు (4) జమ్ము–కాశ్మీర్ (5) కేరళ (6) మధ్యప్రదేశ్ (7) రాజస్థాన్ (8) ఉత్తరప్రదేశ్. ఈ రాష్ట్రాలు దేశంలో సగటు విద్యుచ్ఛక్తి వాడకంకన్నా తక్కువ విద్యుచ్ఛక్తిని వాడుకోవలసినస్థితిలో వున్నాయి. ప్రతిశీర్షపువాడకం గూడా దేశం సగటు వాడకంకన్నా ఈ రాష్ట్రాలలో తక్కువగావుంది. కొన్నిచోట్ల తలకు 1 కి ఈ వాడకం 4.09 యూనిట్లకుగూడా మించిలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ వాడకం 22.21 యూనిట్లుగావున్నదని ఈ సర్వే బృందంవారు పేర్కొన్నారు. దేశంలో సగటు వాడకం 43 54 యూనిటు.

ఇప్పుడు ఎనిమిది రాష్ట్రాలలోను మూడవ ప్రణాళిక ఆరంభనాటికి ఒక్క ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలోతప్ప, తక్కిన ఆరు తరగు రాష్ట్రాలలోను విద్యుత్పత్తి ఉత్పత్తి, పరిస్థితి, వాడకం పరిస్థితి బాగుపడుతుందని ఈ సర్వే బృందంవారు చెబుతున్నారు. (ఐ. పి. ఐ.)

చైనా-రష్యా తగాదా

టిటో సాకుతో క్రుశ్చేవ్‌పై కొత్తదాడి

లండన్, మే 13: యుగోస్లావియాపై ఇంకో తీవ్ర విమర్శను ప్రకటించి, పెకింగ్ ప్రభుత్వం రష్యాపట్ల తనకుగల ఆగ్రహాన్ని, విభేదాన్ని తిరిగి అభివ్యక్తం చేసింది.

యుగోస్లావియా "సోషలిస్టు" దేశం ఏమిటి? అంటూ పీపుల్స్ డెయిలీ ఒకనుదీర్ఘ వ్యాసాన్ని ప్రకటించింది. "కుక్క మాంసాన్ని మేకతల గుర్తుపెట్టటంతో సమ్మతిస్తున్నాడు" అని ఈనాటికి యుగోస్లావ్‌లో జరిగిన రాజ్యాంగ సంస్కరణలను వ్యాఖ్యానిస్తూ వ్రాసింది.

గోస్లావ్ సామ్యవాదాన్ని శ్రీ క్రుశ్చేవ్ అయిన సామ్యవాదంగా గుర్తించి వున్నారు గనుక, ఇప్పుడు పెంగ్ ఈ దాడిని శ్రీ టిటో పేరుతో శ్రీ క్రుశ్చేవ్ మీద సాగిస్తున్నట్లే పరిశీలకులు భావిస్తున్నారు. పూర్వంగూడా రష్యా మీద కసిని తీర్చినా ఇదే విధంగా వెల్లడించుకుంటూ వచ్చింది. కాబట్టి చైనా - రష్యాల మధ్య ప్రారంభం కానున్న మంతనాలకు ఇది శుభశకునంగా లేదనిగూడా పరిశీలకులు పేర్కొంటున్నారు. యుగోస్లావియా విషయంలో శ్రీ క్రుశ్చేవ్‌తో రాజీకి రామావో సిద్ధంగాలేడుగూడా ఇందు వల్ల వ్యక్తం అవుతున్నదనిగూడా వీరు చెబుతున్నారు.

శ్రీ మావో పెడరి తనానికి జవాబుగా శ్రీ క్రుశ్చేవ్, చైనా ప్రతినిధివర్గం మాస్కోకు వచ్చేసమయానికి సరిగ్గా జెల్ గేడ్ ప్రయాణం పెట్టుకున్నారు.

యు. ఏ. ఆర్. డకోటా విమానానికి ప్రమాదం

కైరో, మే 12: 25 మంది ప్రయాణికులతో కైరోనుండి అలెగ్జాండ్రియాకు వెళ్తున్న సంయుక్త అరబ్ ఎయిర్ లైన్సు డకోటా విమానం కైరో డెల్టాలోని మాగ్రామం సమీపంలో ప్రేలియయిరు నేటి రాత్రి మధ్యప్రాచ్య వ్యవహారాల వార్తాసంస్థ వెల్లడిచేసింది.

రైల్వేసర్వీస్ కమిషన్ మద్రాసు

ఎంప్లాయ్‌మెంటు నోటీసు నెం. 7/63/6/10

దక్షిణ రైల్వేమీద ఈ క్రింద ప్రకటించిన కేటగరీల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. అప్రెంటిస్ అసిస్టెంటు వర్క్‌నెంటు వే ఇన్‌స్పెక్టర్ (డిప్లొమా హోల్డర్) స్కేలు రు. 205-280 (18 నెలల శిక్షణ కాలమందు నెలకు రు. 150/- స్టయిఫండు యివ్వబడును. ఈ శిక్షణ కాలము అడ్మినిస్ట్రేషన్‌వారి ఇష్టానుసారము 12 నెలలకు తగ్గించవచ్చును.) 22 ఖాళీలు. (షెడ్యూల్డు కులమువారికి 2 ఖాళీలు రిజర్వు చేయబడినది.) వయస్సు: 18-28 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు 2-6-35 కు ముందుగాను, 1-6-45 కు తర్వాతగాను పుట్టియుండరాదు) అర్హత: సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా. ఇతర షరతులు: క్రింద తెలిపిన కేటగిరీ II లోని రీతిగ.

షరా:- డిప్లొమా పొందిన షెడ్యూల్డు కులము అభ్యర్థులు లభింపనిచో, ఈ తెగకు చెందిన అభ్యర్థులు మెట్రిక్యులేషను లేక సమ అర్హత పరీక్ష ప్యాసై సైన్సు లెఖలలో నేర్పరులై ఉండవలెను. వయస్సు 18-22 సం॥ మధ్య నుండినచో (అనగా 2-6-41 కు ముందుగాను, 1-6-45 కి తర్వాతను పుట్టియుండరాదు) వీరి విషయము ఆలోచింపబడును. ఎన్నుకోబడిన అభ్యర్థులకు నెలకు రు. 130/- స్టయిఫండుమీద 36 నెలల శిక్షణ ఇవ్వబడును. అధిక అకాడమికి విద్యార్హతలుగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

II. అప్రెంటిస్ అసిస్టెంటు వర్క్‌నెంటు వే ఇన్‌స్పెక్టర్ (మెట్రిక్యులేటు) స్కేలు రు. 205-280 (నెలకు రు. 130/- స్టయిఫండుమీద 36 నెలల శిక్షణ ఇవ్వబడును) 31 ఖాళీలు. (షెడ్యూల్డు కులము వారికి 4 ఖాళీలు రిజర్వుచేయబడినది) వయస్సు: 18-22 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు 2-6-35 కు ముందుగాను, 1-6-45 కు తర్వాతను పుట్టియుండరాదు) అర్హత: మెట్రిక్యులేషను లేక సమ అర్హత పరీక్ష ప్యాసై సైన్సు మరియు, లెఖలయందు నేర్పరులై యుండవలెను. ఇతర షరతులు: కష్టమైన పనిలో నిలువగల్గిన మంచి దేహదారుఢ్యముగలిగి కూలీలను అదుపులో వుంచుకొనగల సామర్థ్యముండవలెను. నిర్ణీత శిక్షకు విజయవంతముగ పూర్తిచేసినదే ఎన్నుకొనబడినవారు అసిస్టెంటు వర్కనెంటు వే ఇన్‌స్పెక్టర్లుగ ఎన్నుకొనబడుదురు. వారు లోఖపు సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద రు. 100 చెల్లించవలెను.

III. అప్రెంటిస్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వర్క్సు: స్కేలు: రు. 205-280. (12 నెలల శిక్షణకాలమందు నెలకు రు. 150 వంతున స్టయిఫండు ఇవ్వబడును.) 2 ఖాళీలు. షెడ్యూల్డు కులము వారికి రిజర్వుచేయబడినది. వయస్సు: 18-28 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు 2-6-41 కు ముందుగాను, 1-6-45 కు తర్వాతగాని పుట్టియుండరాదు.) అర్హత: సివిల్ ఇంజనీరింగులో డిప్లొమా. ఇతర షరతులు: ఎన్నుకోబడిన అభ్యర్థులు లోఖపు సెక్యూరిటీ క్రింద రు. 100 చెల్లించవలెను.

IV. కమర్షియల్ అప్రెంటిస్ (2 సం॥ శిక్షణ కాలము. స్టయిఫండు స్కేలు: రు. 150-5-155 ఇవ్వబడును.) 6 ఖాళీలు: వయస్సు: 20-24 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు తేది 2-6-39 కి ముందుగాని 1-6-43 కు తర్వాతగాని పుట్టియుండరాదు) అర్హత: లా గ్రాడ్యుయేటు, శిక్షణ విజయవంతముగ ముగిసిన తర్వాత అప్రెంటీసులను జీతము రు. 205-280 ల మీద అసిస్టెంటు కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లుగ తీసికొనబడవచ్చును. ఇతర షరతులు: ఎన్నుకోబడిన అభ్యర్థులు అడ్మినిస్ట్రేషన్‌వారు నిర్ణయించు రీతిగ సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలెను.

V. అప్రెంటిస్ మెకానిక్ (మెట్రిక్యులేటు) (5 సం॥ శిక్షణ కాలమందు స్టయిఫండు రు. 130-5-150 ఇవ్వబడును.) 47 ఖాళీలు. (షెడ్యూల్డు కులమువారికి 7 ఖాళీలు రిజర్వుచేయబడినది) వయస్సు: 15-19 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు 2-6-44 కు ముందుగాను, 1-6-48 కి తర్వాతను పుట్టియుండరాదు.) అర్హత: మెట్రిక్యులేషను లేక సమ అర్హత పరీక్ష ప్యాసై, లెఖలు, సైన్సులో నేర్పరులుగా యుండవలెను. శిక్షణ విజయవంతముగ పూర్తిచేసినదే ఎన్నుకొనబడినవారు అప్రెంటీసులను చార్జ్‌మెన్ 'సి' ఉద్యోగము, రు. 205-280 ల మీద ఇవ్వబడవచ్చును. ఇతర షరతులు: ఎన్నుకొనబడిన అభ్యర్థులు లోఖపు సెక్యూరిటీ క్రింద రు. 100 చెల్లించవలెను.

VI. లేబరేటరీ అసిస్టెంటు: స్కేలు రు. 110-200. 2 ఖాళీలు. వయస్సు: 20-30 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు 2-6-33 కు ముందుగాని 1-6-43 కు తర్వాతగాని పుట్టియుండరాదు) అర్హత: కెమిస్ట్రీ, మెటలర్జీ లేక కెమికల్ టెక్నాలజీలో డిగ్రీ, గుర్తించిన మెటలర్జికల్ లేబరేటరీలో అనుభవముగలవారికి ప్రాధాన్యతకలదు.

VII. సర్వేయర్ (S&T) (ప్రైసీ) స్కేలు రు. 110-200. (3 నెల శిక్షణకాలమందు నెలకు రు. 110 స్టయిఫండు ఇవ్వబడును. 26 ఖాళీలు. (షెడ్యూల్డు కులమువారికి 4 ఖాళీలు రిజర్వుచేయబడును. వయస్సు: 18-30 సం॥ మధ్య. (అనగా అభ్యర్థులు 2-6-33 కు ముందుగాను 1-6-45 కు తర్వాతగాని పుట్టియుండరాదు) అర్హత: మెట్రిక్యులేషను లేక సమ అర్హత పరీక్ష ప్యాసై (డిస్టెమ్పర్డ్ లేక మోటార్) వందు డిప్లొమా పొందియుండవలెను. స్త్రీలకు దరఖాస్తుచేయ అర్హతగలదు. వారు కూడ దరఖాస్తుచేయ గోరదగినది.

షరా:- (i) ఇందుకు అవసరమైన డిప్లొమా పరీక్షకు కూర్చునియుండి అందులో పాసుగల అభ్యర్థులు I, III మరియు VII వరకు గల కేటగరీలలోని ఉద్యోగములకు అర్హులైనయెడల అట్టివారుకూడా దరఖాస్తుచేయవచ్చును. అట్టి దరఖాస్తులు కమిషన్‌వారి నమ్మతిమీద తాత్కాలికముగా ఆలోచింపబడును. పరీక్షలోనెగ్గిన ప్రూఫ్‌ను ఇంటర్వ్యూ జరుగు తేదీకి ముందుగా గాని లేక ఆ తేదీనగాని దాఖలు చేసిన తరువాతనే వీరికి ఉద్యోగము యిచ్చే విషయం ఆలోచించబడును.

(ii) I, III మరియు VII కేటగరీలకు షెడ్యూల్డు కులము అభ్యర్థుల్లో కోరబడిన అర్హతలు/లేక అనుభవం గలవారు లభింపకున్నయెడల కమీషనువారి సమ్మతి మీద, అట్టివారిలో ప్రత్యేక అర్హతలుంటూ పైవాటికి సరిపోగలరని తోచినవారికి సడలింపు కొంత చూపబడును. ఒకవేళ షెడ్యూల్డు కులము అభ్యర్థులు I మరియు VII కేటగరీలకు లభింపకున్నయెడల 'యితర' తెగలకు చెందిన అభ్యర్థులు ఆలోచింపబడుదురు.

2. షరతులకు లోనైన అలవెన్సులు ఎన్నుకొనబడిన అభ్యర్థుల కివ్వబడును.

3. ప్రతి కేటగిరీలోని ఖాళీల సంఖ్య తాత్కాలికమైనవి. ఇవి అవసరములను బట్టి మారుచుండవచ్చును.

4. ప్రెయిసీ/అప్రెంటిస్ కేటగిరీలకు ఎన్నుకోబడిన అభ్యర్థి విషయములో, సదరు అభ్యర్థి శక్తికి మించిన సందర్భాలలో తప్ప, అప్రెయిసీ/అప్రెంటిస్ ప్రెయినింగు నుండి విరమించుకోనివ్వరు. శిక్షణానంతరము అభ్యర్థి ఉద్యోగమునకు యెన్నుకొనబడినయెడల రైల్వే అడ్మినిస్ట్రేషను కోరినచో అతను కనీసము 5 సం॥లు పనిచేయవలసియుండును. ఈ షరతులను పాటించనిచో, ప్రెయిసీ/అప్రెంటీసు అభ్యర్థి ప్రెయిసీ/అప్రెంటీసు కాలమునందు పొందిన ఖర్చునంతయు అడ్మినిస్ట్రేషనువారికి వాపసు చేయవలసియుండును. ప్రెయిసీ/అప్రెంటీసునందు ప్రవేశించుటకు ముందుగా వారు ఒక ఇండెంనిటీ బాండు మరియు ఒక సెక్యూరిటీ వ్రాసి యివ్వవలెను.

5. గరిష్ఠ వయోపరిమితి సడలింపు - తేది 1-6-63 నకు (a) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకున్ను (b) ఇండియాలోని పూర్వపు ఫ్రెంచి స్థావరములయందు నివసించి ఫ్రెంచి భాషలో విద్య నేర్చుకొన్నవారికి II, IV, V, VI మరియు VII కేటగరీలకై 5 యేండ్లున్ను మరియు I, III కేటగరీలకు 30 యేండ్లకంటె యెక్కువ గాకుండను (c) రిజర్వ్‌డులు మరియు సినిలైన పాకిస్థాన్ కాందిశీకులకు మరియు స్వతంత్రులు కానట్టి జమ్మూ-కాశ్మీర్ ప్రాంతీయులకు I నుండి V కేటగరీలకు 30 ఏండ్లవరకున్ను; VI, VII కేటగరీలకు 40 ఏండ్ల వరకున్ను; (d) యుద్ధములో పనిచేసిన అభ్యర్థులకు VI, VII కేటగరీలకు వారి యుద్ధకాలపు వర్షీను మరియు ఆటుపైన చేసిన మిలిటరీ సర్వీసు వారి వయస్సునుండి తగ్గించబడును. అట్టివారు యుద్ధంలో తాము పనిచేసిన సర్వీసులను రుజువుపరచుచూ గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజస్ట్రేటువారిచే జారీ చేయబడిన సర్టిఫికేటు వందవలయును. అయితే యితర కేటగరీలకు 30 సం॥ వయస్సు. (e) ఇండియా పౌరులుగావుంటూ సీలోన్‌నుండి వంపబడి, సీలోన్‌లోని ఇండియా హైకమిషన్ వారివద్ద పొందిన సర్టిఫికేటు దాఖలుపర్చినవారికి II, IV, V, VI, VII కేటగరీలకు 3 యేండ్ల సడలింపున్ను, I, III కేటగరీలకు 30 ఏండ్లకంటె ఎక్కువగా వుండరాదు. (f) అమల్లోనున్న ఆర్డర్ల ప్రకారము పని చేయుచున్న III, IV తరగతి రైల్వే పనివారలకు అనగా లాఖ్యాలిక కూలీలకు మినహా యితరులకు వయోపరిమితి పైవిధముగా లేక మరేవిధముగానైనా తగ్గింపునకుగాని అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు ఫారమందలి మొదటి పేజీలో వయస్సు తెదురుగ తమ క్లెయిములను తప్పక తెల్పవలెను.

5. పరీక్ష/ఇంటర్వ్యూలకై పిలువబడు షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు ఉచిత రైల్వే పాసు లివ్వబడును.

6. దరఖాస్తులను రైల్వే సర్వీసు కమిషన్స్ నిర్ణయించిన ఫారముమీదనే పంపవలెను. ఈ ఫారము యే రైల్వే సర్వీసు కమీషనుదైన ఫారవారేది. ఇది ముఖ్యమైన రైల్వే స్టేషనులలో రు. 1/- చెల్లించి (షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారు, కాందిశీకులు 25 న॥ పై మాత్రం చెల్లించవలెను.) స్వయంగా పొందవచ్చును. మద్రాసులోని యీ కమిషన్ ఆఫీసులో దరఖాస్తు ఫారములు స్టాకు చేసి అమ్మబడవు.

7. పెన్సు/ఇంటర్వ్యూలకు పిలువబడిన షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఉచిత రైల్వే పాసు లివ్వబడును.

8. అభ్యర్థులు తమ దరఖాస్తులో (i) తమ సంతకముగల ఇటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటో మరియు (ii) లోగడగల అనుభవము, ప్రస్తుతనర్వీసు తెలుపుస్టేటుమెంటు; (iii) తమ ఫలితములను తెలియపర్చుటకు 15 న. పైన్లాంపు అంటించిన తమ సంత అడ్రసు గల ఒక కవరు (iv) స్టాంపు వేయని 9" × 4" పరిమాణము గల సంత అడ్రసుగల మరొక కవరు (v) దరఖాస్తు ఫారములో తెలిపిన డాకుమెంట్లన్నియు జతపర్చి పంపవలెను. దరఖాస్తు ఫారంలో ప్రింటెడ్ కార్డు/షీటుమీద పోస్టల్ స్టాంపు అంటించ నక్కరలేదు. దానిని పూర్తిచేయ నక్కరలేదు.

9. ఒకటికంటే యెక్కువ కేటగరీలకు దరఖాస్తుచేయదలచినవారు ప్రతి ఒక్క కేటగరీని వరుసక్రమంగా వేరు వేరు దరఖాస్తు ఫారములో తప్పక పంపవలయును. దరఖాస్తును పంపు కవరుమీద ఎంప్లాయ్‌మెంటు నోటీసు నెంబరు, మరియు దరఖాస్తుచేయు కేటగరి వివరము వ్రాయవలెను.

10. దరఖాస్తుఫారములో అచ్చువేయబడియున్న ముఖ్యమైన నలభాల తొలగించుచూ, తాత్కాలికంగానగాని లేక శాశ్వతముగానగాని ప్రభుత్వోద్యోగములో రైల్వేతోసహా పోవుండు అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ అధికార్ద్వారా పంపవలెను. తమదరఖాస్తులు సకాలములో తమ అధికార్ద్వారా పంపుటకు వీలుగాదని తోచినయెడల, వారుఆ విషయమును కమిషన్‌వారికి తెలుపుచూ, తమదరఖాస్తులను నకలములో తమ అధికార్ద్వారా పంపుచూ, తమ అధికార్కు కూడా ఈ విషయమును యెరుకపరచవలెను.

వీరి దరఖాస్తులు తాత్కాలికముగా కమిషన్‌వారిచే అంగీకరింపబడును. అయినా అవసరమైన వ్రాతపరీక్షలకు/ఇంటర్వ్యూలకు, వీరు తమ అధికార్ద్వారా "వో అబ్జక్షన్" సర్టిఫికేటు హాజరుపరిచిన తర్వాతనే అనుమతింపబడుదురు.

11. దరఖాస్తులు "సెక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, తెథెడ్రల్ రోడ్, మద్రాసు-6" వారికి 10-6-1963 వ తేదీ సా॥ 5-30 గంటల్లోగా చేరేట్లు పంపవలెను. అండమాన్సు, నికోబార్ ద్వీపములలోని వ్యక్తులు దరఖాస్తు చేయదలచినయెడల, వారి దరఖాస్తులు మాత్రము కమిషన్ ఆఫీసులో తేది 25-6-63 సా॥ 5-30 గంటల వరకు అందుకొనబడును.

12. అభ్యర్థులు ఈ నలభాలను మరియు అచ్చువేసిన దరఖాస్తు ఫారమును, జాగ్రత్తగా చదివి, దరఖాస్తు ఫారం భర్తీచేయవలెను. దరఖాస్తు (ఎ) సక్రమంగా భర్తీచేయుకున్నను (బి) తప్పులూ, కొట్టూ, దిద్దులు, వగైరాలు వున్నను (సి) వివిధ పేరాలలో భర్తీచేసినను (డి) నలభాల ననుసరించి భర్తీచేయనివియు నిరాకరింపబడును. ఏవిధమైన కాన్వాసింగు చేసినా అభ్యర్థి అనర్హుడు కాగలడు.

నూపరింటెండెంటు

వేసవి ఉత్సవం

మధు, మే 11: కొడైకెనాల్‌ను విలాస యంత్రాల కేంద్రంగా ప్రపంచంలోనికి తెచ్చే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం మే 23 నుండి అయిదురోజులపాటు అచట 'వేసవి ఉత్సవం' జరుపుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ సమాచార, పబ్లిసిటీ శాఖ మే 23 నుండి మూడురోజులు నాటక ప్రదర్శనలను మే 26, 27 తేదీల్లో జానపద నృత్యాలను ఏర్పాటు చేస్తుంది

కొడైకెనాల్ సరస్సులో పడవలను నడపటంతో పోటీని నిర్వహించటానికి కొడైకెనాల్ పాలకవర్గం ఏర్పాట్లు చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అబ్‌స్ట్రాక్ట్

ధర్మాదాయ సంస్థలు-తూర్పు గోదావరి జిల్లా-పెద్దాపురం తాలూకా మరియు టౌను శ్రీ మంగిపూడి లక్ష్మీనరసింహం సంస్కృత వేదపాఠశాల, నిర్వహణలో లోపములు-హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టము 1951 లోని షరతులను వర్తింపచేయుట - ప్రాథమిక నోటిఫికేషను జారీ చేయబడినది.

హోం (ఎండోమెంట్స్ I) శాఖ

జి.ఒ. ఎం.ఎస్. నెం. 747/17-4-63

From the Dy. Commissioner, HR&CE Lr. No. DCI 32/61 CT A3 d/2-11-1961.

From the Commissoner, HR&CE (A) Deptt. Lr. No. A3/27611/61/3/d/23-11-1962.

From the Board of Revenue BP.Rt.No.3934/62/d/27-12-62.

ఆర్డరు:

దిగువ తెల్పిన నోటిఫికేషను ఆంధ్రప్రదేశ్ గెజట్‌లో ప్రచురింపబడును.

నోటిఫికేషను

క్రింద షెడ్యూలులో తెలిపిన విధముగా ధర్మాదాయ సంస్థలైన "శ్రీ మంగిపూడి లక్ష్మీనరసింహం సంస్కృత వేద పాఠశాల" వ్యవహార విషయములు సక్రమముగా నిర్వహింపబడుటలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి తెలుపబడివున్నందున;

మరియు పైనుదహరించిన ధర్మాదాయ సంస్థ సక్రమముగా నిర్వహింపబడుటలేదని ప్రభుత్వమువారు నమ్మవలసివున్నందున,

సదరు ధర్మాదాయం (శ్రేయస్సు దృష్ట్యా) దానికి 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రవిరియా) హిందూ దేవాదాయ మతాదాయముల చట్టం (అక్టు 19 ఆఫ్ 1951) అన్ని నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింప జేయడం అవసరమని ప్రభుత్వం తృప్తి చెందినందువల్లను,

సదరు అక్టు, 3 వ సెక్షన్ (1) వ సబ్ సెక్షన్ ద్వారా సంక్రమింప జేయబడిన అధికారం అనుసరించి, పైన తెలిపిన ధర్మాదాయమునకు సదరు అక్టు నిబంధనలను, దానిక్రింద చేయబడిన రూల్సును పై ధర్మాదాయమునకు వర్తింప జేయుటకు తలపెట్టిన నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయబడగూడదో సదరు ధర్మాదాయములో ఆసక్తిగలవారు 5-7-63 లోగా కారణములు తెలియజేయవలెను.

హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హోం (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, రెండవ సెక్టరీకి పై తేదీలోగా చేరు విధమునకు పేరు పేరు దరఖాస్తులు వరుసక్రమంగా విచారింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరుపేరను, ఉత్తర్వునను)

ఎస్. చంద్రమౌళి రెడ్డి,

డిప్యూటి సెక్రటరీ టు గవర్నమెంటు.

షెడ్యూలు

1. ట్రస్టువారి ఉద్దేశ్యమునకు అనగా సంస్కృత వేద పాఠశాలను జరుపు విషయమునందు భంగ మేర్పడినది. మరియు వస్తుత ట్రస్టీ శ్రీ మంగిపూడి సూర్య నారాయణారావుచేత జరుపబడుటలేదు.
2. కీ. శే. శ్రీ మంగిపూడి లక్ష్మీనరసింహం, పెద్దాపురం వారిచే 24-10-38 తేదీ రిజిస్ట్రర్డు వీలునామాకు విరుద్ధముగా పై ధర్మాదాయ ఆస్తులు వస్తుత ట్రస్టీ అనుభవములో నున్నది. అందులో వి రు. 10,000 తక్కువకాని రాబడిని వస్తుత ట్రస్టీ వాడుకొంటున్నారు.
3. ట్రస్టు ఆస్తులను సక్రమముగా లీజుకు యివ్వటం లేదు. జమ ఖర్చు లెఖలు వ్రాయటంలేదు.
4. ట్రస్టు ఆస్తులను పరాధీనము చేసియున్నారు. అట్టి చర్యలు ట్రస్టుని బాధించవు. చెల్లవు.

తిరుపతి. 10-5-63.

సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తి. తి. దేవస్థానం.



వేసవి విడిదికేంద్రం హార్‌స్లి కొండలమీద కొత్తగా నిర్మించిన "క్లబ్" భవనం.

కెప్టెన్ చాండ్‌కు వీర పతకం

ఇండోనీషియా ప్రదానం

జకర్తా, మే 12: ఇండోనీషియా నైమానిక దళాభివృద్ధికి ప్రతిభావంతమైన సేవలను చేసినందుకు ఇండోనీషియా ప్రభుత్వం విన్న ఇచ్చుట భారత వైమానిక ప్రతినిధివర్గం వాయకుడు గ్రూపు కెప్టెన్ చాండ్‌కు వీరపతకం 'బింటాంగ్ ధర్మ'ను బహూకరించింది.

అధ్యక్షుడు శ్రీ సుకర్నో తరఫున ఇండోనీషియా వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ఓమర్‌ధనీ ఈవతకాన్ని శ్రీ చాండ్ చొక్కాకు గుచ్చారు.

వాలుగోళ్ళు ఇండోనీషియాలో ఉన్న తదనంతరం వారుతిరిగి భారత్‌లో పనిచేయటానికి వచ్చేకొద్దిరోజుల్లో రానున్నారు.

కెప్టెన్ చాండ్ ఇచ్చట పనిచేసిన కొంబో భారత వైమానిక పాఠశాలల్లో ఇండోనీషియా వైమానిక దళాలకు చెందిన 3000 మందికి సాంకేతికశిక్షణ యివ్వబడింది:

కావలెను

కేసరి హైస్కూలు, త్యాగరాయనగర్, మద్రాసు-17, వారికి శాశ్వతమైన హెడ్ మాస్టర్ ఉద్యోగానికి 45-55 సం॥ మధ్య వయస్సు గల వారి వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రభుత్వంవారి ఉత్తరవు ప్రకారము జీతము, అలవెన్సులు ఇవ్వబడును. అభ్యర్థులు సోషల్ స్టడీస్ నందు తెలుగు గ్రాడ్యుయేట్లుగా యుండి యింగ్లీషు కూడా బోధించగలిగి వుండవలెను. అభ్యర్థుల అర్హతలు, సర్వీసు వివరములు తెలుపు దరఖాస్తులను దిగువ సంతకపుదారునికి 25-5-63 తేదీలోగా అందునట్లు పంపవలెను. అభ్యర్థులు ఇంటర్వ్యూలకు తమ స్వంత ఖర్చుల మీద హాజరు కావలెను. ఎన్నుకోబడిన అభ్యర్థులు 14-6-63 వ తేదీన ఉద్యోగములో ప్రవేశించవలసియుండును.

దివాన్ బహదూర్

బి. వి. హరిరావు నాయుడు, బి.ఎ.బి.ఎల్, సెక్రటరీ, కేసరి ఎడ్యుకేషన్ సొసైటీ, 19, రామన్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసు - 17.

అబ్‌స్ట్రాక్ట్ టెండరు నోటీసు

1373 వసలీలో అనగా 1-7-63 మొదలు 30-6-1964 వరకు ఒక సంవత్సరమునకు, తిరుమల తిరుపతి దేవస్థానములకు సంబంధించిన దేవస్థానములు క్యాంటీన్లు, యితర సంస్థలు పిట్టకు కావలసిన ఈ క్రింద వివరించిన వస్తువులు వగైరాలు సప్లయి చేయుటకు, కాంట్రాక్టుచేయ కోరువారు 29-5-63 తేది సాయంత్రము 4 గంటలలోగా తిరుమల, తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో సీల్డుచేసిన టెండర్లు, చేరునట్లు పంపుకోవలయును. పై టెండర్లను, ఆ తేది సాయంకాలము 4-30 గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారివల్లగాని వారివల్ల అధికారముపొందిన ఏ యితర అధికారుల వల్లగాని తెరువబడును. ఆ సమయములో టెండరుదార్లు కూడ హాజరు కావచ్చును.

తిరుమలలోను, తిరుపతిలోను, గోశాలయందున్న, పశువులు, ఏనుగులు, గుర్రములు, పిట్టలకు కావలసిన మేత. అనగా (1) ఎండు పరికనవు, (2) పచ్చి కనవు (3) జొన్న చొప్ప (4) రాగి చొప్ప (5) తుంగ జంబు (6) మర్రి, రాగి ఆకుదినుసులు (7) అవిశాకు వగైరా వస్తువులు సప్లయిచేయుటకున్ను దేవస్థానములకున్ను, దేవస్థానమునకు సంబంధించిన యితర సంస్థలకున్ను, కావలసిన — కూరగాయలు, తమలపాకులు, గూవలు, అనే మట్టివంటి పాత్రలు మొదలగునవి సప్లయి చేయుటకున్ను, ఉత్సవములో కావలసిన మతాబులు, బురుసులు, వగైరా బాణములు సప్లయి చేయుటకున్ను, ఉత్సవములో తిరివీలు, వాహనములు మోయుటకున్ను, వాషింగ్టన్ లైట్లు, పెట్రొమాక్సు లైట్లు, యిలాంటివి పిట్టను మోయుటకున్ను కావలసిన మజ్జార్లకు సప్లయి చేయుటకున్ను దేవస్థానము క్యాంటీన్లు వగయిరా సంస్థలకు కావలసిన తడిలేని మంచి ఎండు చింతబొగ్గులు సప్లయిచేయుటకున్ను టెండరు కండిషన్లు, ఫారములు. ఇతర వివరములు తెలుసుకొనగోరువారు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో ఆఫీసు పనిచేయుకాలములో విచారించి తెలుసుకొనవచ్చును.

సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తి. తి. దేవస్థానం.

క్రీడారంగం

జాతీయ బాస్కెట్‌బాల్:

మైసూర్ బాలురు, స్త్రీల గెలుపు: ఫైనలుకు సీనియర్‌ల రాక

సెమిఫైనలులో ఆంధ్రపై సర్వీసెస్ విజయం

బెంగుళూరు, మే 13:

నిన్న నిక్కడ 13 వ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మైసూర్ బాలుర, స్త్రీల ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. సీనియర్‌ల పోటీలలో ఆంధ్రప్రదేశ్‌ను సర్వీసెస్ (నిరుటి విజేతలు), రైల్వేస్‌ను మైసూర్ ఓడించి ఫైనల్సు చేరుకొన్నవి.

సర్వీసెస్-ఆంధ్రప్రదేశ్ పోటీలో సర్వీసెస్ విరామ సమయానికి 43-21 పాయింట్లు అధిక్యత సంపాదించింది.

బాలుర, స్త్రీల పోటీలలో వెగ్గినవారికి అర్థిక మంత్రి శ్రీ బి. డి. జట్టి ట్రాఫీలు బహూకరించారు.

మ్యాచీల ఫలితములిని: (మొదట పేర్కొన్న జట్టు గెలుపొందినట్లు)

సీనియర్‌లు (సెమిఫైనల్స్) సర్వీసెస్ 91 (ఈజన్‌సింగ్ 23, కుపిరాస్ 18, సురేంద్రకుమార్ 16, సర్బజిత్‌సింగ్ 12, గురుదయాల్‌సింగ్ 6, మొహిందర్‌సింగ్ 6, కవాబాయ్ 6, ఆల్మీర్‌సింగ్ 4), ఆంధ్రప్రదేశ్ 55 (లక్ష్మణ్ 13, అరిపిన్ 12, కమల్ 10, మహాబూద్ 7, శంకర్‌ప్రసాద్ 4, కాన్‌లక్ 5, థాక్ 2, రమణారావు 2).

మైసూర్ 72 (రాజగోపాల్ 26, నరసింహరాజన్ 18): రైల్వేస్ 65 (శాన్‌లక్ 19, రాధాకృష్ణ 17, ముంటాశిర్ 13, మీనాక్షిసుందరం 10, గోవర్ధన్ ఆరు)

బాలుర పోటీలు: ఫైనల్స్-మైసూర్ 81 (మునియప్ప 32, డి. కె. ప్రభాకరావు 14, రఘునాథ్ 14, జయరాజ్ 13, శంకర్ 4, రామానుజం 4): మద్రాసు 58 (నారాయణస్వామి 30, రామస్వామి 11, తంగరాజన్ 7, జగన్నాథన్ 6, సుందరరాజ్ 5). విరామ సమయానికి స్కోరు 35-25.

స్త్రీల ఫైనల్సు: మైసూర్-పశ్చిమ బెంగాల్ 42-36 (విరామ సమయానికి స్కోరు 15-14.)

ఎస్. పి. మిశ్రాకు మైసూర్ టైటిల్

సోదరునిపై హైదరాబాద్ ఆటగాని గెలుపు

బెంగుళూరు, మే 13: నిన్న నిక్కడ మైసూర్ రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో సీనియర్‌ల సింగిల్స్ ఫైనలులో హైదరాబాద్ ఆటగాడు ఎస్. పి. మిశ్రా తన సోదరుడు ఎస్. ఎస్. మిశ్రాను 6-1, 6-2, 6-2 గేములలో నోడించివేశారు.

డబుల్స్ ఫైనలులో మిశ్రా సోదరులు ఆర్. కె. రావ్, బాలసుబ్రహ్మణ్యంలపై 6-3, 6-0, 6-2 గేములలో గెలుపొందారు.

హైదరాబాద్‌లో 6 మైళ్ల పరుగు

ఇ. ఎమ్. ఇ. సెంటర్ గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11: ఎథ్లెటిక్ ఇన్‌స్టిట్యూట్‌వారు ఇక్కడ నిర్వహించిన అరు మైళ్ళరిలే పరుగు పందెమును ఐ. ఎమ్. సి. సెంటర్ 27 నిమిషాల 45 సెకండులలో పూర్తిచేసి ప్రథమస్థానం వహించింది.

టీముల వివరం: (1) ఐ. ఎమ్. ఇ. సెంటర్ - డే, బ్వార్, సింగ్, తరణ్ సింగ్ తర్లోక్‌సింగ్.

ద్వితీయస్థానం: కోచింగ్‌క్యాంప్ టీము—ఆంగమల్లా, వరసింహం, శాన్యూల్, బలరాజ్

తృతీయస్థానం: సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే: గంగారావు, శ్యామ్, ఓంప్రకాష్, విర్నెస్ జాన్.

జాతీయ కబడి పోటీలు

ట్రివేండ్రం, మే 11: 12వ జాతీయ కబడి ఛాంపియన్‌షిప్ పోటీలు ఆల్లాబాద్‌లో ఈనెల చివరివారంలో జరుగుతవి. కేరళజట్టు తాత్కాలికంగా నిర్ణయమైనది.

ఫరూక్ ఆలి ఆధిక్యత

ఆల్వీ, దవేలపై గెలుపు ఫలితం

బొంబాయి, మే 12: ఐదవ జాతీయ చతురంగ పోటీలో ఎనిమిది రౌండ్‌లు జరిగే సరికి మహారాష్ట్రి ఆటగాడు ఫరూక్ ఆలీ పేరు పొయింట్లు సంపాదించి అందిరికైనా ఆధిక్యత వహించి వున్నారు.

శ్రీ ఫరూక్ ఆలీ ఏడవరౌండ్‌లో హైదరాబాద్ ఆటగాడు పి. పి. ఆల్వీని, ఎనిమిదవ రౌండ్‌లో గుజరాత్ ఆటగాడు ఎస్. ఎన్. దవేను వోడించారు.

ఎనిమిదవరౌండ్ మ్యాచీలో కొన్నింటి ఫలితాలిని: (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు)

ఎస్. ఆరన్: ఎస్. ఆర్. వాహి.

ఆర్. ఎఫ్. మదన్: సి. బాపిరాజు.

బందరు రేవు అభివృద్ధి

పరిశీలనకు ఉన్నతాధికారుల రాక

బందరు, మే 11: బందరురేవు అభివృద్ధికి గతమాసం హైదరాబాదులో జరిగిన సమావేశంలో మంజూరుచేసిన 22 లక్షల రూపాయల మొత్తం వ్యయపరచి అభివృద్ధి పనులు అమలు చేసుటకుగాను స్టేటు పోర్టు అధికారి శ్రీ ఎల్. టి. ఎట్. స్థానిక రేవు అధికారి శ్రీ ఏ. ఎస్. జి. డ్రేస్, మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టరు శ్రీ ఏ. డి. మణి శక్కడకు వచ్చారు. జాతీయ హార్బరు బోర్డు సభ్యుడు శ్రీ యస్. భక్తవత్సలంతో కలిసి సముద

కొలంబో రాజ్యాలచే చైనాదురాక్రమణఖండన

ప్రతిపాదనలను పెకింగ్ తిరస్కరించిన కారణం

న్యూఢిల్లీ, మే 12

భారతదేశంపై దురాక్రమణను జరిపినట్లు కొలంబో సభలో పాల్గొన్న ఆరు తటస్థరాజ్యాలు మొత్తం మీద చైనాను దుయ్యబట్టినందువల్ల నే, చైనా ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలను తిరస్కరించిందని యిప్పుడు తేలింది.

అప్పుడే లభ్యమైన కొలంబోసభ తాలూకు పత్రం ఒకటి యీ విషయాన్ని బయటపెట్టింది.

సింహళ ప్రధానమంత్రి అధికారరీత్యా జారీ చేసిన కొలంబో ఏకాంత, బహిముక్త పరిగణించి ముఖ్యమైన నిర్ణయాలను మాత్రమే పేర్కొన్నట. అవిగూడా న్యూఢిల్లీ ఉదహరించబడ్డాయి. ఈ పరిస్థితుల్లో భారతదేశం బహిరంగా వివరణలు కోరవలసి వచ్చింది.

ఇక చైనా ప్రభుత్వానికి, యీ కొలంబో రాజ్యాలు అందజేసిన లేఖ పూర్తి ఇష్టంగా ఉంది. ఈ ప్రధాన నిర్ణయాలను మాత్రమే కాకుండా, ఆయా రాజ్యాలు, యీ నిర్ణయాలకు రావటానికి దోహదం కలిగించిన పరిస్థితులను గూడా యీ రాజ్యాలు, చైనాకు అందజేసిన తమ లేఖలో వివరీకరించాయి. సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గత జనవరిలో పెకింగ్ దర్శించినప్పుడు ఆ పత్రాన్ని చైనా ప్రధానికి అందజేసి ఉన్నారు. ఈ పత్రపు ప్రతిని వారు భారతదేశానికి పంపిఉండలేదు. చైనాను నొప్పించటం యిష్టంలేకనో, లేక హిమాలయ సరిహద్దులపై చైనాచేసిన పనిని గురించి యీ సభ విధంగా అభిప్రాయపడ్డాది భారతదేశానికి తెలియరాదని భావించి ఉండటంచేతనో ప్రతిని భారత్‌కు పంపలేదు.

ఈ పత్రంలోని ప్రతిపేరా, నిజానికి ప్రతి వాక్యమూ గూడా "యీ ఆరు రాజ్యాలు" అని ప్రారంభించబడటం మాత్రే, ఈ పత్రంలో ఏమి చెప్పబడినప్పటికీ అది ఈ ఆరు తటస్థ రాజ్యాల సమిష్టి అభిప్రాయం మైనట్లు చైనా ప్రభుత్వానికి స్పష్టం చేయటం కోసమేనని తోస్తుంది. న్యూఢిల్లీయులు కొలంబో రాజ్యాలను రెండు భాగాలవారిని విందించకుండాను భారతదేశానికి తెలిపిన వివరణలు సమావేశ పత్రాల్లోని కానవి తూచీకరించకుండాను ఉన్నట్లయితే ఈ పత్రం వెలుగు ముఖం చూచి వుండేది కాదు.

"ఈ సైనిక చర్య మంచి ఏ పక్షమూ ప్రవేశ అనం పొందగల స్థితిలో ఉండరాదు." అని కొలంబో ప్రతిపాదనలోని మొదటి సిద్ధాంతం వ్యక్తం చేయటం చైనా ప్రభుత్వానికి కోపకారణమైంది. భారతదేశం సైనిక భద్రతకు దిగి లాభం పొందే ప్రసక్తే లేనందు వల్ల యిది చైనా దురాక్రమణకే ఇద్దేశించబడ్డది.

ఇంతే కాక ఈ పత్రం మెక్‌మాహన్ రేఖకు తూర్పున పశ్చిమ భాగాలను గురించి గూడా ప్రస్తావించింది.

కొలంబో రాజ్యాలు చేసిన విమర్శలన్నీ కలిపితే చైనా దురాక్రమణను అవి గట్టిగా ఖండించినట్లు ధ్వనితమవుతుంది. చైనా క్రమక్రమంగా భారత భూభాగం మీదికి ముందుకు గమనించి సైనిక స్థావరాలు నెలకొల్పిన తీరునుగూడా ఈ పత్రం ఖండిస్తున్నది.

డెమాస్కస్‌లో ప్రదర్శనలు

పోలీసు కాల్పుల్లో ఒకని మృతి

కెయిరో, మే 12: డెమాస్కస్ విశ్వవిద్యాలయంలో విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు పాల్గొనినకాల్పులు ఫలితంగా ఒక విద్యార్థి, మరణించినట్లు మధ్య ప్రాచ్య వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

సిరియాలో సర్వాధికారాలు తమచేతుల్లోకి తెచ్చుకోవాలని జాకోపారీ చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈ ప్రదర్శనలు జరిగినట్లుగూడా ఈ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

చైనాచర్యను సమర్థించే వీలేదు

డాంగే విస్పష్టప్రకటన

పాట్నా, మే 11: భారతదేశంమీద చైనా దురాక్రమణ జరిపిందనీ, దానినిబట్టి అంతర్జాతీయ రాజకీయ ప్రమాణంతోనైనా సమర్థించే వీలులేదని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఘాటే నిన్న విస్పష్టంగా ప్రకటించారు.

శ్రీ డాంగే అక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అయితే చైనీయులచర్యను సమర్థించేవారు మిగతా కమ్యూనిస్టు దేశాలుగాని, కమ్యూనిస్టుపార్టీలుగాని చెడుగా చిత్రించడానికి వినియోగించుకోరదన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ అమలపరిస్తున్న తటస్థవిధానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ హృదయపూర్వకంగా సమర్థిస్తోందని ఆయన తెలియజేశారు. ఆ విధానాన్ని విడనాడవలసిందని మిగతా రాజకీయపక్షాలు ప్రధానమంత్రిని నిరంతరం పత్రికలు చేస్తున్నాయి, కమ్యూనిస్టు పార్టీ గత ఎన్నికలసంవత్సరాలుగా దానిని సమర్థిస్తోందన్నారు. కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలకు తటస్థవిధానం సమిష్టి వేదికను సమకూర్చిపెట్టిందనికూడ చెప్పారు.

ఇరుపక్షాలలో ఉండిన అయుధసహాయాన్ని కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకిస్తున్నదని డాంగే తెల్పారు. "ఇరుపక్షాలకూడా ఏ దేశం సహాయం చేసినా మేము పార్శ్వస్థాం" అని ఆయన అన్నారు.

చైనాలోని కమ్యూనుల వద్దతిలో వయోజనులు, దృఢగాత్రులు శ్రమించేపనులు చేయవలసివుండగా, వయోవృద్ధులు, వికలాంగులు "ఏవోద కేంద్రాలలో" రకరకాల పనులు చేయవలసివుంది. ఇలాంటి ఒక కేంద్రంలోని వారి నిజస్థితిని ఈ ఫోటో చూపుతున్నది.

సైనిక పాటవంకంటె ఆర్థిక విజ్ఞాన శాస్త్రపటిమ ప్రధానం

నెహ్రూ హితవు: అత్యవసర పరిస్థితివల్ల సర్వబలసంపన్నం కాగలమని ఆశాభావప్రకటన

లక్నో, మే 13:

భారత్‌పై చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన అత్యవసర పరిస్థితి దేశానికి మేలుచెయ్యగలదని, ఇందుమూలంగా రక్షణ విషయంలోను, ఆర్థిక అభ్యున్నతి విషయంలోను దేశం మరింత పటిష్ఠమవడం తథ్యమని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న వక్కాణించారు.

ఉత్తరప్రదేశ్ ఆర్య ప్రతినిధిసభ రత్నోత్సవాలకు శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతూ దేశం కష్టనష్టాలపాలయింటే సంవత్సర ప్రణాళికలను అమలుపరచితీరాలని, దేశపటిష్టతలో ప్రజలకు నిజంగా నమ్మకంపుంటే అధికోత్పత్తి సాధించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

మొత్తం భారతజాతిని సైనిక సమాయత్తం చేసినందువల్ల దేశం బలసంపన్నం కాదని విజ్ఞాన శాస్త్రాలలో, సాంకేతిక విద్యలలో అభివృద్ధి సాధించి ఆర్థికపటిమను వృద్ధిచేసుకోవాలని హితవుచెప్పారు. నేడు చైనా పటిష్ఠంగా వుండటానికి కారణం ఇదే అని కూడా అన్నారు.

భారత తటస్థ విధానాన్ని శ్రీ నెహ్రూ సమర్థించి ఏ రాజ్యకూటంలోను భారత్ చేరదలచలేదని నిశదపరిచారు.

"ప్రపంచాన్ని నేడు క్లిష్టపరిస్థితి ఎదుర్కొంటున్నది. సాయుధసంఘర్షణ ప్రబలంగా ఎప్పుడు ప్రారంభంకాగలదో, అణ్యస్త్రాలతో వృద్ధి ఎప్పుడు బుగ్గిఅయిపోతుందో ఎప్పుడూ చెప్పలేకుండావున్నారు. అంచేత మనం అన్ని సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిరంగంలోను మనం బలసంపన్నులమై వుండాలి. మనకు చైతన్యం కలిగించి మనలను ఉత్తేజితులను చేసిన రాజా రామమోహన్‌రాయ్, రామకృష్ణపరమహంస, స్వామి వివేకానంద, స్వామి దయానంద, గాంధీజీ ప్రబోధాలను, ఉన్నత లక్ష్యాలను సతతం దృష్టిలో పెట్టుకోవాలి" అని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

ఉత్తరప్రదేశ్ విధానసభ సభాపతి శ్రీ మదన్‌మోహన్‌వర్మ ఇతకు ముందు శ్రీ నెహ్రూ స్వాగతంచెబుతూ విద్యావ్యాప్తికి ఆర్య సమాజం నిర్వహించిన కృషిని ప్రశంసించారు.

యువ కర్షకులకు శిక్షణ సంస్థలు

భోపాల్, మే 12: ఆధునిక వ్యవసాయ పద్ధతులలో యువకులైన వ్యవసాయదారులకు శిక్షణ నివ్వేందుకు మధ్యప్రదేశ్‌లో త్వరలో 7 'యువకర్షకుల విద్యాసంస్థలు' నెలకొల్పబడుతాయి.

మాళ్వాప్రాంతములో ఆ యా భూముల మట్టిని పరీక్షించే కేంద్రముకూడా ప్రారంభించబడుతుంది. వ్యవసాయదారులకు శిక్షణనిచ్చే విద్యాసంస్థలు కమీషనర్ల దిగువను అన్నిటిలో ఏర్పాటు చేయబడుతాయి.

ఆఫ్ఘన్ రాజుతో రాష్ట్రపతి చర్చలు

కాబూల్, మే 12: రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు అఫ్ఘన్‌రాజు శ్రీ మొహమ్మద్ జాహిర్‌షాను కలుసుకున్నారు. అంతర్జాతీయ వ్యవహారాలను గురించి, ఆర్థిక వ్యవహారాలను గురించి నిన్న ప్రారంభమైన చర్చలను కొనసాగించారు.

ఈ మంతనాలకు డా॥ గోపాలరెడ్డి, రాష్ట్రపతి కార్యదర్శి శ్రీ ఎస్. దత్, నిదేశాంగశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వరదయాళ్, రాయబారి శ్రీ ధమిజీలు గూడా హాజరైనారు.

ఈ ఇద్దరు రాజ్యాధిపతులు తమ తమ ప్రణాళికలను గురించి, అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలను గురించి చర్చించారు. ఉభయ దేశాలమధ్య ప్రవర్తిల్లుతున్న సత్సంబంధాలను గురించిగూడా చర్చించారు.

ఇంతకు పూర్వం అఫ్ఘన్ ప్రధానమంత్రి, ఇతర మంత్రులు రాష్ట్రపతితో చర్చలు జరిపారు.

భారత్, అఫ్ఘన్‌దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవలసిన విషయాలపై ఉభయదేశాల సమాచార మంత్రుల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా ఉభయదేశాలకు పనికివచ్చే రేడియో ప్రసారాల విషయంలో అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది.

నేపాల్‌లో పెట్రోలు కిరసనాయిలు కొరత

ఆహారధాన్యాలకు రేషనింగ్

కాట్మాండు, మే 12:

నేపాల్‌లో పెట్రోలు, కిరసనాయిల్, ఆహారధాన్యాల కొరత ఏర్పడింది. ముఖ్యంగా బియ్యం చిక్కడం కష్టంగా వుంది.

భారత్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించబడినప్పటినుండి భారత్‌నుండి తగినంతవస్తువులు లేక కిరసనాయిల్, పెట్రోలు కొరతఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.

కాట్మాండులోయ అంతటా ఆహారధాన్యాల నొకదుకాణాలను ప్రభుత్వము ఏర్పాటుచేసి, రేషనింగ్ పద్ధతిపై ఆహారధాన్యాలు ప్రజలకు పంపిణీ చేయడము జరుగుతున్నది.

ఇద్దరు కమ్యూనిస్టుల విడుదల

బెల్గామ్ మే 12: గత నవంబర్ 11 నుంచి భారతరక్షణ నిబంధన క్రింద నిర్బంధంలో వుంచబడిన ఇద్దరు కమ్యూనిస్టులను—శ్రీ చాందుకుట్టి, శ్రీ డి. పి. సేగ్‌గారను నిన్న యిక్కడ విడుదలచేశారు.

అమెరికా వైఖరి: కాస్ట్రో హర్షం

న్యూయార్కు, మే 11: ప్రవాసంలో ఉన్న క్యూబనులు క్యూబాపై దాడి చెయ్యకుండా అమెరికా జాగ్రత్త వహించ దలచడం హర్షదాయకమని, క్యూబా అమెరికా సంబంధాలు మెరుగుపడాలని తాను కాంక్షిస్తున్నానని క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో హవానాలో క్రిందటి నెలలో రికార్డు చెయ్యబడిన ఒక టెలివిజన్ గోష్ఠిలో పేర్కొన్నారు.

క్యూబాలో ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న అమెరికా కంపెనీలకు పరిహార మిచ్చేందుకు తాను సిద్ధమేనని కూడా డాక్టర్ కాస్ట్రో అన్నారు.

దక్షిణఆఫ్రికాపై ఆంక్షలు: ఇంకా బ్రిటన్ అమెరికాల వ్యతిరేకత

తీవ్రచర్యలవల్ల ప్రయోజనంలేదని ఉభయదేశాల ప్రతినిధుల ప్రసంగం

న్యూయార్కు, మే 12: దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ఆంక్షలు విధించటానికి సమితి చేసే ప్రయత్నాలకు బ్రిటన్, అమెరికా ఇంకా విముఖతనే చూపుతున్నట్టు సమితిలోని ఆఫ్రో ఆసియా రాజ్యాల ముఖ్య ప్రతినిధులు నేడు వెల్లడిచేశారు.

శ్రీ పాట్రిక్ డీన్ (బ్రిటన్), శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ (అమెరికా) టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ దక్షిణాఫ్రికా తన వర్ణ వివక్షణ విధానాలను మార్చుకోటానికి సమితి దక్షిణాఫ్రికకు నచ్చచెప్పే విధానాన్ని అనుసరించాలని అదే ఉత్తమ మార్గమని చెప్పడి చేశారు.

దక్షిణాఫ్రికా వర్ణవివక్షణ సిద్ధాంతాన్ని తమ ప్రభుత్వం గర్హిస్తున్నదని కాని ఘాటు తీర్మానాలవల్ల ముఖ్యంగా ప్రస్తుత తరుణంలో ఆంక్షలు విధించటంవంటి చర్యలను తీసుకోవటంవల్ల ప్రయోజనం ఉంటుందా అని బ్రిటన్ సందేహిస్తున్నదని శ్రీ డీన్ తెల్పారు

"మొత్తం సమాజం క్షేమం లక్ష్యం కావాలి"

నెహ్రూ ఉద్బోధ

లక్నో, మే 13: వ్యక్తులు తమ తమ మోక్షానికి ఆశించడంకాక మొత్తం సమాజ క్షేమం, మోక్షం ఆశించడం, లక్షించడం ధర్మమని న్యాయమని అని భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ ఉద్బోధించారు.

ఆర్యప్రతినిధి సభారత్నోత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతూ — హిందూమతం వైయక్తికమోక్షానికే ప్రధాన్యమిస్తున్నా వ్యక్తిగతంగా తనకిది నచ్చదని భారతప్రధాని అన్నారు. గాంధీమహాత్ముడు లోకశ్రేయానికి పాటుపడిన సంగతి ఈ సందర్భంలో జ్ఞాపకపరిచారు.

"ధర్మము"ను నిర్వచిస్తూ కర్తవ్య నిర్వహణే ధర్మనిర్వహణ అని అన్నారు. ధర్మము మతమునుకూడా సూచించవచ్చునని సమగ్ర పదమైనందున కర్తవ్యంకూడా అందులో చేరవుపడన్నారు.

నవయుగధర్మమును నిర్వర్తించవలసిందిగా విద్యావంతులకు శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

కొందరు స్వార్థానికి కొందరు నరకానికి పోతారనేది సంకుచితవిశ్వాసమని, అందులో తనకు నమ్మకంలేదని, ప్రజలు సంకుచిత దృక్పథాలకు వదిలి చెప్పే మతములు ప్రబోధించిన విశాలదృష్టిని అలవరచుకోవాలని హితవు చెప్పారు.

మ్యూజియమ్‌ల ప్రాధాన్యం: నెహ్రూ అభిభాషణ

లక్నో, మే 12: మ్యూజియం (పాతిన వస్తు భద్రశాల)లు చరిత్రకు చిహ్నాలని, గతానికి వర్తమానానికి సంధానకర్తలు వంటివని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ పేర్కొన్నారు.

13 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ప్రభుత్వ మ్యూజియంకు శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతూ దేశంలో మ్యూజియంలను విరివిగా నెలకొల్పవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదన్నారు. పిల్లలు పాఠశాలలో కంటె మ్యూజియముల ద్వారా దేశగత చరిత్రను, పరిణామాలను సులభంగా ఎక్కువగా నేర్చుకొనగలుగుతారన్నారు.

భారతదేశంలో ప్రతి గ్రామంలోను, చిన్నదైనా పెద్దదైనా ఒక మ్యూజియం ఉండితీరాలన్నారు. పట్టణాలలోను, నగరాలలోను ప్రత్యేకమైన బ్రహ్మాండమైన మ్యూజియంలు ఉండవలెనని అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

వందేళ్ల ఏండ్ల చరిత్ర గల భారత



కొంగోలోని ఒక పుంగులా శిబిరంలో హెచ్చరికలు కొరుతూ తిరుగుబాటుచేసిన 2,000 మంది పోలీసులను సైనికులు చెల్లాచెదురుచేశారు

హైతీ తరపున ప్రవాస ప్రభుత్వం

దువాలియర్ పతనానికి కృషి: అధికార ప్రకటన

డాన్, మే 12

హైతీతరపున ప్రవాసంలో ఒక ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. ఇందులో శ్రీ లూంగా జీజాయ్(68), శ్రీ జీన్‌పాల్ సిగ్నోల్ (48) ఇంకా ఇతరులు వున్నారు. హైతీలోని రెండు రాజకీయ పక్షాలకు వీరు నాయకులు. దాదాపు 80 శాతందాకా ప్రజలు తమ్ము బలపరుస్తున్నట్లు వీరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేకమైనదని, హైతీలో అధ్యక్షుడు దువాలియర్ ప్రభుత్వం పడిపోయిన 9 నెలలోగా ఎన్నికలు జరిపించ గలమని గూడా ఈ ప్రకటనలో వెల్లడిచేశారు.

ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇతర రాజ్యాల గురించి ప్రకోపం ప్రయత్నిస్తున్నది.

అమెరికా వైఖరి: కాస్ట్రో హర్షం

న్యూయార్కు, మే 11: ప్రవాసంలో ఉన్న క్యూబనులు క్యూబాపై దాడి చెయ్యకుండా అమెరికా జాగ్రత్త వహించ దలచడం హర్షదాయకమని, క్యూబా అమెరికా సంబంధాలు మెరుగుపడాలని తాను కాంక్షిస్తున్నానని క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో హవానాలో క్రిందటి నెలలో రికార్డు చెయ్యబడిన ఒక టెలివిజన్ గోష్ఠిలో పేర్కొన్నారు.

క్యూబాలో ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న అమెరికా కంపెనీలకు పరిహార మిచ్చేందుకు తాను సిద్ధమేనని కూడా డాక్టర్ కాస్ట్రో అన్నారు.

క్రైస్తవ వివాహాలు

బిల్లు రాజ్యాంగవిరుద్ధమని భారత బైబిల్ మండలి విమర్శ

న్యూఢిల్లీ, మే 11: క్రైస్తవ వివాహ విధుంబిల్లు (స్పెషల్ మ్యారేజ్ అండ్ డివోర్సు మోనియల్ కాజెస్‌బిల్లు) రాజ్యాంగ విరుద్ధమనీ, బైబిల్‌కు, క్రైస్తవులకు అధికసంఖ్యాకుల భావాలకు అది వ్యతిరేకంగా ఉన్నదనీ భారత బైబిల్ క్రైస్తవసంఘాలు విమర్శించింది.

క్రైస్తవ దేవాలయాలు (చర్చిలు) కేంద్ర ప్రభుత్వానికే గుర్తింపబడి అయినా ఉండాలనీ లేదా వాటి మంత్రులు విదేశాలను ధృవపరచటానికి రాష్ట్రప్రభుత్వాలనుంచి లైసెన్సులు పొందాలనీ యీ బిల్లులోని 6, 7 క్లాజుల విధుంధిను న్నట్లు క్రైస్తవసమాజాలు అధ్యక్షుడు శ్రీ జాన్ పాల్‌దార్కీ చెప్పారు.

దేశంలో మతాలకు అలాంటి నిర్బంధాలు విధించకపోవటంవల్ల యీ క్లాజులు పక్షపాతంతో కూడుకొని ఉన్నాయన్నారు.

పుస్తకములు

తెలుగు, హిందీ స్వయంశిక్షణ; ఇతరుల సహాయం లేకనే హిందీ చదువను, వ్రాయను, మాట్లాడను, అతి సులభంగా నేర్చుకొనవచ్చు. వెల రూ. 4-50 పోస్టు ఖర్చులు 0-85. జగన్నాథ్&కో.పి.బి.1859,మద్రాసు-1.

ఋణము పొందండి

రు. 250నుండి10000 వరకు పెండ్లి,వ్యాపారం, ఇళ్లు, కారు, స్కూటర్ వగైరాలుపొందుటకు స్వంతవూచీపై సులభ నెలవాయిదాల్లో తేలికగా చెల్లించు షరతుపై పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. నేడే ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. Kuber Finance (P) Ltd., (K-44) AMRITSAR-5.

కావలెను

నెలకు 125 రూ॥నుండి 220 రూ॥ జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC S. S. L. C; H. S. C; andMatric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P., ఎం. ఓ. పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal, B. T. & T. T. COLLEGE, 6/17 line, Brodipet, Guntur-2.

టెండరు ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించిన ఈ క్రింద యివ్వబడిన పనికి రిజిస్టర్డు కంట్రాక్టర్లుమండియు మరియు యింజనీరింగ సంస్థలనుండియు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరు పట్టికలు, స్పెసిఫికేషన్లు ప్లానులు మొదలగునవి సూపరింటెండింగు యింజనీరు, నాగార్జునసాగర్ ఎడమకాలువ సర్కిల్, మిర్యాలగూడ కార్యాలయమునుండి సెట్టు 1 కి అమ్మకపు సొమ్ముతో సహా రూ॥ 8-16 న.పై. బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు విజయవుర (ఉత్తరము) నకు డిమాండ్ డ్రాఫ్టురూపములో చెల్లించి తేది 5-6-63 తరువాత కార్యాలయము పనిచేయు దినములలో ఉదయము 11 గం॥ నుండి సాయంత్రము 4-30 గం॥ వరకు పొందవచ్చును.

టెండరుపత్రాలు కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయమునకు తేది31-5-63 లోగా చేరవలయును. టెండర్లు తేది 15-6-63 3-00 గం॥ వరకు స్వీకరింపబడి ఆదేరోజు సాయంత్రము 4-00 గం॥ తెరువబడును.

వరుస సంఖ్య	పని వివరము	పని పూర్తి కావలసిన కాలము	బయానా ధనము రూ.	కంట్రాక్టు పద్ధతి
1.	నాగార్జునసాగర్ ఎడమకాలువ మట్టిపని త్వష్టం చేను 184-50 నుండి చేను 187-50 వరకు	18నెలలు	13,626	లంప్‌సమ్

టెండర్లు ఇవ్వదలచినవారు ఈ క్రింద నుదహరింపబడిన పత్రములు దాఖలుచేయగోరుచున్నాము
1. ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెటు
2. టెండరు యిచ్చువారిపద్ద పనిచేయుస్థితియందున్న యంత్రముల జాబితా
3. ఇదివరలో పూర్తిచేసిన పనులు వాటి గడువు మరియు మొత్తం విలువ
4. టెండరు ఇచ్చువారిపద్ద నున్న సాంకేతిక నిపుణుల జాబితా.

టెండరు ఖరీదుకై చెల్లించిన లోక్కము ఏ పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్, మిర్యాలగూడా, ఆంధ్రప్రదేశ్. } (సం) బి. సత్యనారాయణ, సూపరింటెండింగు యింజనీరు. P.W.D.

పుత్తూరు పంచాయతీ

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా యీ దిగువ కనుపరిచిన పనులు పుత్తూరు పంచాయతీ ఏరియాలో జేయవలసి యున్నది. పనకు పనులకు సీలు టెండర్లు యీ దిగువ నంతకమువేసిన వారిచేగాని హరి యనుమతిపొందిన వారిచేగాని 25-5-63 తేది సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. ఆదేరోజు సాయంత్రము 4-30 గంటలకు సీలు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
	రు. పై.	రు. పై.
1. కార్వేటినగరం రోడ్డుయందు ఉత్తరదిశయందు బజారువీధినుండి తిరుపతి-అరక్కోణం రోడ్డు వరకు సిమెంటు కాలువ కట్టుట.	4250-00	212-50
2. కార్వేటినగరం రోడ్డుయందు దక్షిణనైవున్న సంత వీధినుండి పోలీసు స్టేషన్ వరకు సిమెంటు కాలువ కట్టుట.	4500-00	225-00
3. బజారువీధియందు ఉత్తరపు దిశనుండి పడమటి నైవున (టౌను బ్యాంకి నందు) మండి నందు వరకు సిమెంటు కాలువ కట్టుట.	2700-00	135-00
4. బజారువీధియందు పడమరనైవున (టౌను బ్యాంకి నందు) మండి నందునుండి కార్వేటినగరం రోడ్డు వరకు సిమెంటు కాలువ కట్టుట	3250-00	162-50
5. బజారువీధియందు తూర్పుదిశయందు సిమెంటు కాలువ కట్టుట	4700-00	235-00
6. కావువీధియందు పశ్చిమ దిశయందు సిమెంటు కాలువ కట్టుట 1 వ రిచ్చి	2500-00	125-00
7. కావువీధియందు పశ్చిమ దిశయందు సిమెంటు కాలువ కట్టుట. 2 వ రిచ్చి	3200-00	160-00

పుత్తూరు, చిత్తూరు జిల్లా. } (సం) సి. వై. దొరసామి మొదలియార్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌ఛార్జి.



గంటల పంచాంగం

శ్రీశోభకృన్నామసం॥ వైశాఖబహు పంచమి
1963 సం॥ మే 14 మంగళవారం
సూర్యోదయం ఉ. 7-19 ఉత్తరాషాఢ
రా. 3 36 వర్జ్యం ప. 10-49 ల 12 30 రు.
బహు షష్ఠి మే 15 బుధవారం
బహు షష్ఠి ఉ 7-43 శ్రవణం
తె. 4-10 వర్జ్యం ఉ. 7-41 ల 9-19 రు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయడి యొనరించిన
పదవరి యుపకారము తన మనంబునకగు దా
వారులకు నరి పేయకువికి
పరాయణము పరమధర్మవిభుడు కృష్ణున్.
(మహాభారతము)

శ్రీశోభకృన్నామసం॥ వైశాఖబహు పంచమి
మంగళవారం

బస్సు ఛార్జీలు: కొత్త ప్రతిపాదనలు

బస్సురూట్లమీద తిరిగి రేట్లు పెంచడానికి ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు ప్రకటించింది. దీన్ని బట్టిరూట్లనుపరిశీలించేశారు. మామూలు బస్సురూట్లు పట్టణాలలో బస్సులు, కొండదార్లిబోపోయేబస్సులు, జంటనగరాలలో బస్సులు, ఇట్లా వేరు వేరు పేర్పాట్లు చేశారు. వీటికి ప్రత్యేకంగా రేట్లు హెచ్చించాలన్నది ఈ ప్రతిపాదనల సారాంశం. అంతేగాక వీటి అన్నింటికి కనీసపు ప్రయాణాలు వాటికి తిరిగి కనీసపు రేట్లు ఇందులో సూచించారు. ఉదాహరణకు: మామూలు బస్సురూట్లు వున్నాయి; వాటిమీద 8లోమీటరుకు 3¾ నయాపైసలు ఛార్జి విధిస్తారు. ఇదేరూట్లమీద ఆరుమైళ్లలోపు ప్రయాణాలకు 25 నయాపైసలకన్నా ఎక్కువ వసూలు చేయకూడదన్నది మరొక మరతు. ఇందులో చిత్రమేమంటే నిర్ణయించిన రేటు ప్రకారం అయితే 6 మైళ్ళకు 22½ నయాపైసలకన్నా ఎక్కువ కాదు. కాని పై మరతుల ప్రకారం 25 న.పైసలు వసూలు చేయవలసివుంటుంది. అంటే ఈ రేట్ల ఏర్పాటులోనే మొదటి ఆరు మైళ్లమీద మనిషికి 2½ నయాపైసలు అధికంగా వసూలు చేస్తారన్నమాట. ఇదేరకమైన పద్ధతి పూర్ణాంకాలుగాని చిల్లర విషయంలో కూడా అనుసరించాలని ప్రతిపాదనలు తెలుపుతున్నాయి. రేటు పూర్ణాంకంగాకి పైన చిల్లరగా తేలితే, అది 2½ పైసల అయితే 5 పైసలు వసూలు చేయవచ్చునని ఒక నియమం విధించారు. ఈ చిల్లర దగ్గర చిత్రమైన పద్ధతిలో నూటికి నూరుపాళ్లు వంతున రేట్లు అధికం చేయదలిచారు.

ఇందులో ఇటువంటిస్పష్టంగా కళ్ళకు కన్పించే శబ్దాల సంగతి అట్లావుంచివేద్దాము. ఇప్పుడు అసలు రేట్లు పెంచవలసిన అవసరం ఏమి వచ్చిందన్న దే ప్రశ్న. ఇదివరకు ఒకసారి రేట్లు పెంచిన సంగతి తెలిసిందే. అందువల్ల అప్పుడే తిరిగి ఈ విధంగా పెంచడం దేనికి? బస్సుప్రయాణాలు సుఖప్రదంగా వున్నాయనిగాని లేక ఈకొత్త హెచ్చింపువల్ల సుఖావహం అవుతాయనిగాని ఎవరూ అనుకోడానికి వీలు లేనేలేదు. తగినన్ని బస్సులు లేని కొన్ని కొన్ని రూట్లలోకూడా బస్సు ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు ప్రాణాంతకం అయిపోతోన్నది. బస్సు బయలుదేరే చోట్లలో సంగతి ఎట్లావున్నా మధ్య మధ్య ఆగేచోట్లమాత్రం బస్సు ఎక్కడం ఎవరికైనా అత్యంత ప్రయాసగా నూ అసాధ్యంగా నూ పరిణమిస్తున్నది. ఇది మామూలుగా వున్న ఇబ్బంది. ఇవిగాక ప్రభుత్వం బస్సులమూలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు అనేకం వున్నాయి. ఇవి కొత్తగా ఏర్పడినవికావు; బస్సులను జాతీయం చేసిన అనంతరం నుంచీ ఏర్పడినట్టివి. ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి అదనంగా ధనం కావాలి అంటే అది వాదనకు నిలిచేవిషయం కాదు. ఇప్పుడు వున్న బస్సులమీద వస్తున్న డబ్బు ఏమవుతున్నది? అక్కడా భంమీద నడవడం లేదంటే అందుకు కారణాలు ఏమిటో విచారించి బయటపెట్టాలి. అంతేగాని రేట్లు పెంచి ఏమీ చేస్తాయంటే అర్థం కన్పించదు. ఎందుచేతనంటే, పూర్వం రేట్లు పెంచినందువల్ల ఏమి సౌకర్యాలు ప్రజలకు సమకూరాయి? ఏ ప్రయోజనమూ ఏ సౌకర్యమూ చేకూరలేదు. అందువల్ల ఇప్పుడు పెంచినా పరిస్థితి తిరిగి యథాప్రకారమై కొనసాగుతుంది.

అంతేగాక ప్రజలు, రాష్ట్రం కేంద్రం విధించినా అనేక రకాల పన్నులభారంచేత కృంగిపోతున్నారు. ఈ కొత్త పాత పన్నులు చాలావరకు పరోక్షంగా వేస్తున్న పన్నులే, అంటే సన్నకారు జనాన్ని దెబ్బతీసేవి. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈ బస్సు రేట్ల పెంపుదల కూడా ఇంకో రకమైన పరోక్షపు పన్నుగా తయారవుతుంది. జనం ఎంత భారం అని భరించగలరు? ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం ఈ విషయాలన్నింటిని జాగ్రత్తగా విచారించాలి. తమ బస్సులకు ఎవరు పోటీ పెట్టేందుకు వీలులేదుగదా అని సౌకర్యాలు కల్గించడం కట్టిపెట్టి భరించలేని ఛార్జీలతో బస్సులు నడిపడం పూనుకుంటే అది ప్రభుత్వం బస్సులను జాతీయం చేస్తున్న విధానం ప్రజాకంటకంగా తయారవుతుంది. ప్రైవేటుబస్సులువుంటేవారికి లాభవే ప్రధానం కాని, ప్రజలకు సౌకర్యాలు కల్పించడం విధానం కాదన్న వాదాన్ని అనుసరించిగదా వీటిని జాతీయం చేయడం జరిగింది? అయినప్పుడు జాతీయం చేసిన బస్సు మార్గాలలో ప్రజలకు ప్రయాణసౌకర్యం లేనప్పుడు, ప్రజల అవసరాలకు తగినట్లు బస్సులను నడపలేకపోతున్నప్పుడు ఈ రేట్ల పెంచి ప్రయాణికులను పీడించడం దేనికి? ప్రజలకు సుఖంగా వుండేవిధంగా బస్సులను నడపలేని పక్షంలో ప్రభుత్వం ఆ బస్సులను తిరిగి ప్రైవేటు సంస్థలకు అప్పగించడం మంచిది.

హిమాలయాలను మించిన నైతికధార్మం

సరిహద్దులో సైన్యాన్ని గూర్చి సర్వసేనాని ప్రశంస

ధార్వుల (పిథోర్‌గర్ జిల్లా) మే 12: సేనాధిపతి జనరల్ జె. ఎన్. చౌధురీ ఈజిల్లాలోని అగ్రస్థావరాల తనిఖీనిపూర్తిచేశారు తర్వాతవారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అచటి సేనల నైతిక ధార్మం హిమాలయాలకన్నా నమున్నతంగా ఉన్నదని చెప్పారు.

ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 13: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కానపూర్. లక్నోలో కార్యక్రమాలను ముగించుకొని తిరిగివచ్చారు.

మద్యనిషేధం

మొరార్జీ అభిప్రాయం

పాంబన్, మే 12: మద్యనిషేధంలో ఇప్పుడో, మరి ఎప్పుడో దేశంఅంతకు వ్యాప్తి చెందుతుందని, గోవాలోకూడా ఆ నిషేధం ఏర్పాటుపెట్టబడుతుందని ఆర్థికమంత్రి మొరార్జీదేశాయ్ నేడు ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

మద్యనిషేధం విషయంలో రెండువర్షాల కాదాలు నిస్పృహనూ, ఒకరు మద్యనిషేధం కావాలంటే, మరికొకరు అక్కరలేదంటున్నారని, మొత్తంమీద మద్యనిషేధం అనుకునేవారికి విజయం తథ్యమని, బొంబాయిలో నిషేధం విఫలమైందన్నమాట సరియైంది కాదని గూడా ఆయన చెప్పారు.

గురువు పండెములనుగూడా నిషేధించడం తగునా అనగా, శ్రీ దేశాయ్ గురువు పండెములు, మద్యం ఒకతరగతి వ్యసనాలు కావని, అందువల్ల వాటిని ఒక్కస్థాయిలో పెట్టి ఆలోచించడం తగదని సమాధానం ఇచ్చారు.

గోవా భవిష్యత్తును గోవాప్రజలే తేల్చుకోవాలి అని, అయితే కేంద్రపాలిత ప్రాంతాలకు ఆర్థికభద్రతను ఎల్లకాలం కేంద్రంభరిస్తూ వుండడం సాధ్యంకాదని శ్రీదేశాయ్ చెప్పారు.

మా గోవాలో కాంగ్రెస్ కార్యకర్తల భేటీలో మాట్లాడుతూ, కాంగ్రెసువాదులు తమలోతాము తగాదాలుపడటం మానుకోవాలని, ఐకమత్యంగా పనిచేయాలని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కోరారు.

జగ్దల్‌పూర్‌లో ఉద్రిక్త పరిస్థితి

భోపాల్, మే 12: బస్తర్‌జిల్లా ప్రధాన కేంద్రమైన జగదల్‌పూర్‌లో పరిస్థితి ఇంకా ఉద్రిక్తపూరితంగానే వుంది. అధికార మండలి తొలగించబడిన బస్తర్ రాజా అనుచరులనుకోర్టు స్వాధీనమునుండి విడుదల చేయాలని కోరుతూ ఆదివాసులు సోమవారం, బుధవారం ప్రదర్శనలు జరిపి, రాజప్రాసాదంలోకి దౌర్జన్యంగా పోయి పోలీసులపై బాణాలు ప్రయోగించారు ఆదివాసుల వాయుకులు కొందరు ఇంకా రాజప్రాసాదంలోనే దాక్కొని వున్నారు. ఆదివాసులపై విషయమై నిరోధంగా ఆందోళన జరుపుతూనే వున్నారు.

రైపూర్ రేంజిపోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జగదల్‌పూర్ చేరుకున్నారు. ఖిలైనుండి అదనపు పోలీసు బలాలను పంపారు. ఇంతవరకు శ్రీ లక్ష్మీదువాలో నలో 16 మందిని అరెస్టుచేశారు. బస్తర్‌రాజా శ్రీ ప్రవీణచంద్రభంజ్ దేవ్ అనుచరుల విడుదలచేసే విషయంపై నిర్ణయం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి వేచివున్నట్లు అధికార వర్గాలవారు తెల్పారు.

బెర్లిన్‌కు హుమయూన్ కబీర్ ఆగమనం

బెర్లిన్, మే 11: భారత శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ. హుమయూన్ కబీర్ నిన్న బెర్లిన్ చేరుకొన్నారు. వారిచట రెండు రోజులు వర్యటిస్తారు. నేడు వారు పశ్చిమ బెర్లిన్ సెనేటుకు సంబంధించిన "స్వర్ణ పుస్తకం"లో సంతకం చేశారు.

సెనేట్ అధ్యక్షుడు శ్రీ వాల్ఫ్‌గాంగ్ కిర్స్ శ్రీ కబీర్‌ను ఆహ్వానిస్తూ జర్మనీకి భారత్‌లో చిరకాలంగా సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని భారత్ ప్రదేశానికి శాంతి సందేశాన్ని చాటుతున్నదని వారన్నారు.

భారత సంస్కృతిని పరిశీలించడానికి విద్యార్థిస్తున్నందుకు శ్రీ కబీర్ జర్మనీకి కృతజ్ఞతలు తెల్పారు.

వారంతకు ముందు బెర్లిన్ గోడను చూశారు. బెర్లిన్ గోడ పేరు ఎత్తకుండా వారు విభజన అనేది ఉండటం మానవజాతికి బాధ కల్గిస్తుందని అన్ని రకాల విభజనలు అంతం కావాలి భారత్ కోరుతున్నదని వారు తెల్పారు.

సహకార వ్యవసాయం

సంఘాలకు కోటిరూపాయల సహాయం

న్యూఢిల్లీ, మే 11: కేంద్రప్రభుత్వం రూపొందించిన ఒక ప్రత్యేకపథకంకింద గ్రామదాన గ్రామములు, భూదాన ప్రాంతాల్లోని సహకారవ్యవసాయసంఘాలను ఆర్థికసహాయంచేయటానికి రూపొందబడ్డ పథకంలోని నిధులనుండి కోటిరూపాయలు కేటాయించబడ్డాయి.

ప్రస్తుతం 4352 నేల ఎకరాలు భూదానమివ్వబడినభూమికిసంబంధించి 4640 గ్రామదానగ్రామాలుండగా యింతవరకు 271 సహకార సంఘాలు ఏర్పాటుచేయబడ్డాయి.

అమెరికన్ వ్యోమగామి గార్డన్ కూపర్

నేడే (మే 14) మెర్క్యురీ అనే అంతరిక్షనౌకలో ప్రయాణానికి సిద్ధమౌతున్న వ్యోమగామి గార్డన్ ఎల్. కూపర్.

అమెరికన్ వ్యోమగామి ఎల్. గార్డన్ కూపర్‌కి ఆకాశయానంచేలగాటంవంటిది. తన ఏడవ ఏటనుంచి విమాన ప్రయాణాలు చేస్తూనే ఉన్నారు. విమానదళం కర్నల్‌గా పనిచేసిన ఆయన తండ్రి మరణించక పూర్వం గార్డన్‌ను విమానంలో ఆకాశంలోనికి తీసుకు వెళ్లి ఒడిలో కూచోపెట్టుకుని విమానం నిలపమని చెప్పుతుండేవారు. గార్డన్ 16 వ ఏటనే పాంతంగా విమానం నడపడం ప్రారంభించారు.

వ్యోమగాము కూపర్ జీవితంలో ఆకాశయానం అతి ముఖ్యమైంది. తన్నాడు ఆయన ప్రముఖ వ్యావృత్తిక విమానాలను పరీక్షించారు. ఛోదకుడుగా పేరొందికగన్నారు. భార్య ట్యూడీ కూడా విమాన ఛోదకురాలుగా చక్కని అనుభవం సంపాదించింది. విరామ సమయాల్లో తనకు ఏది చాల వదడగా ఉంటుందని ఎవరైనా ప్రశ్నిస్తే "ఆకాశయానం" అని వెంటనే కూపర్ జవాబు చెప్తారు.

వారి మొదటి కుమార్తె పసిపాపగా ఉండగానే వారి కుటుంబం వాషింగ్టన్ విమానంలో వారితోపాటు ఆకాశంలో విహరించివస్తుండేది.

అమెరికా విమానదళంలో మేజరు అగు కూపర్‌కు మెర్క్యురీ వ్యోమనౌక పడవటం అతి లేక విషయం. ఆయన ఎప్పుడూ పాఎత్తుకు పోవాలనీ, అతివేగంగా పయనించాలనీ అభిలాషపడుతుండేవారు. ఆ లక్ష్యంతోనే తేలికరకం ప్రాపెల్లర్ విమానాలు నడిపే కూపర్ జెట్ విమానాలు నడిపారు. మానవునిదృష్టిలో అత్యంత వేగంగా నడిచే వ్యోమనౌకను ఇప్పుడు పడవలోతున్నారు.

ప్రాజెక్టు మెర్క్యురీలో తాను దత్తికంగా చేరినతర్వాత శ్రీ కూపర్ లైఫ్‌సైంటిస్ట్ ఇలా వ్రాశారు: "వాలయిత్తున ఒంటరిగా ఆకాశంలో పయనిస్తూ భూమినైపుత్తూస్తే ఎలా ఉంటుందోనని ఆత్రుతపోతుండేవాణ్ణి. ఈ అంతరిక్షయానానికి నన్ను ఎన్నుకొనటంలో నా జీవితం పరాకాష్ఠనందుకొంది."

వ్యోమయానంతర్వాత క్రిందికి వచ్చినప్పుడు తాను మరో విమానంలో రక్షింపబడే విషయమై ఆయన ఎన్నడూ ఆలోచించలేదు. అమెరికా తలపెట్టిన అంతరిక్షంలో మానవ యాత్రా కార్యక్రమంలో ఆయన వ్యోమనౌక నుంచి బయటపడటం, రక్షింపబడటంలో ప్రత్యేక కృషిచేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా దానికితగిన పథకాలేర్పాటు చేశారని ఆయనకు సంపూర్ణవిశ్వాసంవుంది.

తాను పయనించిన వ్యోమనౌక సముద్రానికి జరుగుగా వేలమీదపడినా మరక్షితంగా బయటపడగలనని ధైర్యం ఆయనకు ఉంది బహిరంగప్రదేశాల్లో ముఖ్యంగా అమెరికా పశ్చిమప్రాంత రాష్ట్రాలు పీక్షపోయా, కొలరాడోల్లోని బయళ్ళలో ఆయన నివసించి కారణంగా ఆ ఆత్మస్థైర్యం యేర్పడిందని ఆయనకు వేట, చేపల పట్టటం అంటేఇష్టం. కొలరాడోలో ఆయనకూ, తల్లికీ ఉమ్మడిగా ఒక పశువుగాయమైదానం (రాంచ్) ఉన్నది. ఆమె అక్కడే నివసిస్తున్నది.

గార్డన్ కూపర్ 1927 లో షెనీవిల్లణంలో పుట్టారు. పీక్స్ హోమాలోని ఒక అమెరికన్ ఇండియన్ తెగపేర ఆ పట్టణానికి ఆ పేరు పెట్టారు.

రెండవ ప్రపంచయుద్ధం ముగియడానికి కొద్దికాలంముందు, కూపర్ సెకండరీ స్కూల్లో గ్రాడ్యుయేట్ అయినతరువాత అమెరికన్ మెరైన్‌దళంలో చేరారు. ఆయన యుద్ధరంగానికి వెళ్ళి పడలేదు.

యుద్ధం ముగిసిన తరువాత శ్రీ కూపర్ హోనలూలూ వెళ్లి హవాయి యూనివర్సిటీలో యూడేళ్లపాటు చదువుకొన్నారు. అక్కడ తనకు భార్య కాబోయే యువతి ట్యూడీతో పరిచయమయింది. ఆమె కూడా విమానసూపరింటెండెంటుగా పనిచేస్తూ ఫ్లైట్ కూపర్ ఇద్దరికంగా చేరారు. అవసరమైన పరీక్షలు ముగిసిన వెంటనే ఆయన ఇంటికి వెళ్లి సరాసరి జూనూ పట్టుకొని వ్యోమయాన రంగంలో అడుగు పెట్టారు.

నిమ్మట ఆయన అన్నదిది: "నాకొక సముచిత స్థానం లభించిందని గ్రహించాను. నీలుపురాగానే ఒక్క క్షణం కూడా నేను వృథాగావివ్వదలచుకోలేదు."

జాతీయ అంతరిక్ష వ్యవహారాలసంస్థ (నాసా) ఎన్నుకొన్న వ్యోమగాములు ఏడుగురులో ఆయన చిన్నవాడు. అప్పటికి ఆయన వయస్సు 31 సంవత్సరాలు. ఆయన కిన్నరుడు 35 సంవత్సరాలు. బరువు 150 పౌండ్లు. ఎత్తు 5 అడుగుల 9 అంగుళాలు. ఆయన పింపేర్తుడు. జుట్టు గోధుమవన్నెగా వుంటుంది.

1962 ఫిబ్రవరి 10 వ తేదీన మ్యూనిషియా (ఆస్ట్రేలియా) ట్రాకింగుకేంద్రంలో కమ్యూనికేటుగా పనిచేస్తూ వ్యోమగామి జాన్ గ్లెన్ అంతరిక్షయానం విజయవంతమయ్యేటందుకు తోడ్పడ్డారు. మే 24 వ స్కాట్ కార్పెంటర్ వ్యోమయానంలో మేజర్ కూపర్ నావిగేటర్ (మెక్కిక్) కమ్యూనికేషన్ల కేంద్రం నుంచి అంతరిక్షంలోనికి తన సహచరునితో సంభాషించారు.

తన అవకాశంకోసం ఎదురుచూస్తూ ఆయన ఇలా అన్నారు. "అంతరిక్షంలోనికి ముందుగా వెళ్లిరావడం అంతముఖ్యంకాదు. తన పెట్టిన కార్యక్రమం పూర్తిగా విజయవంతమవటం అవసరం. ఇది ఒక రాత్రి అలా ఆకాశంలో తిరిగి రావటంవంటిదికాదు. దీర్ఘకాల లక్ష్యం. భవిష్యత్తులో అనేక వ్యోమనౌకలు అనేకమంది వ్యోమగాములు అంతరిక్షయానంలో పాల్గొనటం జరుగుతుందని నేను భావిస్తున్నాను."

ప్రాజెక్టు మెర్క్యురీ తనకు సంతృప్తికరంగా ఉన్నదా అని ప్రశ్నలు "ఉన్నది" అని వ్యోమగామి కూపర్ సమాధానమిస్తూ ఇలా అన్నారు. "ఏ వ్యక్తికూడా పూర్తిగా తృప్తి పడకూడదు. ఇతోధిక అభ్యుదయంకోసం సదా ప్రయత్నిస్తుండాలి."

అంతరిక్ష నౌక వివరాలు

గార్డన్ కూపర్ మే 14 న తేదీన చేయతలపెట్టిన భూ గోళ ప్రదక్షిణ యాత్ర వివరాలిని:

బూస్టర్ రాకెట్: అభివృద్ధి చేయబడిన అట్లాస్ క్షిపణి. 130-అడి ఇది 3,60,000 పౌండ్ల ప్రోపెల్లెంట్‌ని జమచేయగలదు.

వ్యోమనౌక: గంట ఆకారపు మెర్క్యురీ మందిరం. దీనిపేరు "ఫెయిత్ సెవన్".

పైలట్: అస్ట్రనాట్ ఎల్. గార్డన్ కూపర్. వయస్సు 36 ఏళ్లు. విమానదళంలో మేజర్.

రాకెట్, వ్యోమనౌకల పొడవు: 95 అడుగులు.

రాకెట్, వ్యోమ నౌక బయలుదేరేటప్పుడు వాటి బరువు: 130 టన్నులు తిరిగి వచ్చి దిగినప్పుడు వ్యోమనౌక బరువు 1 టన్ను.

అట్లాస్ క్షిపణి ఇంధనం: మేజు రకపు కిరసిన్. దీనిని "ఆర్. పి. 7" అంటారు ఇందులో ఇంధనం మండటానికి ద్రవ రూపపు ఆక్సిజన్ (టాక్సు) ఉపయోగిస్తారు.

అట్లాస్ భాగాలు: 3,00,000 విడిభాగాలు ఉన్నవి.

ప్రయోగప్రదేశం: కేప్ కెనావెరల్‌లో 14 వ నంబరు వన్నె

రాకెట్‌తో పయనంచేసేకాలం: 5 నిమిషాలు

ప్రదక్షిణలు: 22 జరపాలని ప్రయత్నం

మొత్తం ప్రయాణకాలం: 34 గంటల 19 నిమిషాలు 22 ప్రదక్షిణల తరువాత పసిఫిక్‌లో మిడ్వే ద్వీపానికి 70-80 మైళ్లు అగ్నేయంగా దిగవలసి ఉన్నది.

ధ్యేయం: దీర్ఘకాలం భారరహిత స్థితిలో ఉంటే కలిగే ఫలితాలు, వ్యోమనౌక, పైలట్ ఎట్లా పనిచేసేది, అంతరిక్షంలో అంతరిక్షం కంటేతో మాడవచ్చునో (మనుషి నౌకల యాత్రకు ఇది ఉపయోగం) దిక్కుకి దృశ్యం, వాయు జ్వాలలు, నక్షత్రాలు వ్యోమయాత్రకు గుర్తులుగా ఉపయోగపడే అనేకాంశాల గురించి సమగ్ర పరిశీలన.

ప్రైవేటు విద్యాసంస్థలకు ఒకే విధంగా గ్రాంటులు మంజూరు

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం: సంస్థల నిర్వహణపై తనిఖీకి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మే 13:

విద్యా సంస్థలకు ఒకే విధంగా గ్రాంటులను మంజూరుచేసే విషయమై ఆలోచించి అందుకు అనుగుణమైన పద్ధతులను అవలంబించవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించినట్లు తెలుస్తున్నది.

విద్యా సంస్థలకు ప్రభుత్వం సహాయం విషయమై ఏ విధమైన అనుమానాలు లేకుండా చేసే నిమిత్తం కేంద్రం ఈ ఆలోచనకు వచ్చినట్లుగూడా తెలుస్తున్నది. ముఖ్యంగా సంస్థలకు ఆ కర్తవ్యమూనికిగాను ఇచ్చే గ్రాంటులు అవ్వింటికి ఒకే విధంగా లభ్యం కావాలని ఈ ఆదేశం అర్థం అయినటు పరిశీలకులు పేర్కొంటున్నారు.

కొన్ని కొన్ని రాష్ట్రాలలో నెలకొల్పబడిన ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ పరిగణనం లభించిన తర్వాతగూడా తమ బాధ్యతలను సరిచేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ఆ సంస్థలను తమవంతు చేసుకోవలసిన స్థితి కూడా ఏర్పడుతున్నది. ముఖ్యంగా సాంకేతికవిద్యా వ్యవస్థలస్థితిగతులు ఇట్లా వుంటున్నాయి. అందువల్ల సాంకేతిక విద్యాసంఘంవారు ఈ గ్రాంటుల విషయంలో తర్జనభర్జనను గురించి మొదటిపరిగా ప్రభుత్వానికి నివేదించారు.

ప్రైవేటు సంస్థలు నడిపే విద్యాసంస్థలపై గట్టి తనిఖీ అవసరమనిగూడా వీరు సూచించారు.

విచారణ లేకుండా దీర్ఘ నిర్బంధం

దక్షిణాఫ్రికాలో అరెస్టులు

జోహాన్‌స్బర్గ్, మే 11: కేవలం పరీక్షించి ప్రశ్నలు వేసేందుకే 90 రోజుల పాటు నిర్బంధంలో వుంచేందుకు పోలీసులకు అవకాశాన్నిచ్చే "నిరాకరణ రహితబిల్లు"లో ఒకనిబంధనక్రింద దక్షిణాఫ్రికా డిటెక్టివ్‌లు గత రాత్రి దాదాపు డజనుమందిని అరెస్టు చేశారు.

జామీన్ మీద విడుదల కావడానికి నిరాకరణ

ఐదుగురు పాక్ ప్రతిపక్ష నాయకుల చర్య

కరాచీ, మే 11: దేశద్రోహ నేరారోపణపై అరెస్టు చేయబడిన 80 మంది ప్రతిపక్ష నాయకులలో ఐదుగురు పశ్చిమ పాకిస్తాను హైకోర్టు నిర్ణయాన్ని అనుసరించి జామీను మీద విడుదల కావడానికి నిరాకరించారు.

జామీనుమీద విడుదలై సుమారు ఒక సంవత్సరం వరకూ ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం పోగొట్టుకోవడంకంటే జైలులో ఉండటమే తమకు ఇష్టమని వీరు తెల్పినటు పాకిస్తాన్ వార్తాసంస్థ తెలుపుతోంది.

జామీనుమీద విడుదల కావడానికి నిరాకరించినవారు: ఆయుతుల్లా మహమ్మద్ ఆరీ ఖురేషీ, నజ్రుల్లాఖాన్, ఖ్వాజా మహమ్మద్, రఫీక్ తుఫేల్ మహమ్మద్, సత్తార్ సమాజీ.

'చైనా దండయాత్ర': రక్షణవిభాగం

గత ఏడాది 350 గ్రంథాలు; వివరణపత్రాలు

న్యూఢిల్లీ, మే 11: చైనాదుర్మార్గమణ ఫలితంగా కేంద్రప్రభుత్వం తాలూకు ప్రచురణవిభాగం, రూపొందించిన వివరణపత్రాలు సంవత్సరంలో, యిదివరలో ఎన్నడూ ప్రచురించనన్ని గ్రంథాలను, తదితర వివరణపత్రాలను ప్రచురించింది.

ఈ విభాగ 350 పైచిలుకు గ్రంథాలు, వివరణపత్రాలను ప్రచురించగా వాటిలో 130 పైగా, దేశస్వాతంత్ర్యంకోసం పోరాటంసాగించేటానికి ప్రజల దృఢనిశ్చయానికి సంబంధించినవి.

జాతీయ అత్యవసరపరిస్థితినిగురించి యీ విభాగ ప్రచురించిన ఎనిమిది ప్రత్యేకప్రచురణలు లక్షప్రతులకు పైగా అమ్ముడుపోయాయి.

లేఖలు

ఉపాధ్యాయుల నియామకం

ఆర్యా! ఈనాటి కొన్ని స్కూళ్ళలో ఉపాధ్యాయుల నియామకం అయోమయంగా వుంది. కొందరికో అధ్వానమనిపిస్తోంది. పేరుకంగా రకమండేమనబట్టగాకుండా, బంధుత్వాన్నిబట్టి గాకుండా, అర్హతనుబట్టి ఉపాధ్యాయుల్ని నియమించడం మంచిది. ఏ విషయం ఎవరు బోధించుటకు అర్హులో తెలిసికొని (ప్రత్యక్షంగా) నియమించడం మంచిదీ జీతం విషయంలో కక్కుర్తిపడి (కొన్ని కమిటీ స్కూల్స్ చేసేపని) తక్కువ జీతం పుచ్చుకొనే లోయర్ ఫారం టీచర్స్ పనిని హైయర్ ఫారం వర్కు చేయించుకొనడం మంచిదికాదు. ముఖ్యంగా పెద్ద స్కూళ్ళను మేనేజ్ చేయాలంటే తగినంతమంది తగిన అర్హులు గల్గిన టీచర్స్‌ను నియమించే విషయంలో ప్రభుత్వమే తగిన బాధ్యత వహించాలని మనవి. ఏ స్కూలు అభివృద్ధిమైనా సదుద్దేశాలు కల్గిన ఉపాధ్యాయుల్నిబట్టే వుంటుంది. వారికి తగినంత ప్రోత్సాహం, ప్రత్యాహం కేవలం వోటి గాటలతోగాక, చేతలతో వారికివ్వడంలోనే వారిని ఆదరించడంలోనే వుంటుంది. స్కూలు అధికారులు ఉత్తమ గుణాలగల ఉపాధ్యాయుల్ని నియమించినపుడు, విద్యార్థుల తల్లిదండ్రులు గూడా అలాంటి టీచర్స్ విషయమై గౌరవం కూడడంలోనే, దోహదం ఇవ్వడంలో స్కూలు యొక్క అభివృద్ధిగూడా ఆధారపడివుంటుంది. ఈ విషయంలో విద్యాధికారులు తగిన [illegible] వహించాలని [illegible]

తెనాలి [illegible]
సీనియర్ తెలుగు పండిట్.

* * *

ధరల పెరుదల: గుప్రజారక్షణ సంఘాలు

ఆర్యా, దేశంలో అత్యవసర పరిస్థితులు దృష్ట్యా—అవసరమున్నవుల ధరలు పెరగకుండా నివారించవలసిన బాధ్యత ప్రజారక్షణసంఘాల కర్తవ్యమైయున్నది. ప్రజలకు అవసరమైన సరుకులను సకాలమునకు—సరసమైన ధరలకు అందించవలసిన బాధ్యత వ్యాపారస్థులపై నున్నది. అవసరమైన సరుకులను దాచి మార్కెట్టుతో లేదనిపించి—అధిక ధరలకమ్మి అక్రమలాభాలుగడించు వ్యాపారులనుపట్టించి ప్రభుత్వము వక్రపుజెప్పి ప్రజారక్షణచట్టం—ధరల నదుపునిబంధనలకు తగినశిక్ష విధించే లాగు చూడవలసిన విధి ప్రజారక్షణ సంఘాల బాధ్యతని వేరుగా చెప్పవలసినవిలేదు.

చైనాదుర్మార్గమణవల్ల దేశంలో ఏర్పడిన అత్యవసరపరిస్థితుల దృష్ట్యా ధరల పెరుగడమను అరికట్టి. చీకటి వ్యాపారస్థిరూపు మాపి ప్రజలకు అవసరమైన సరుకులను సరిసైన ధరలకు అమ్మించవలసినదిగా రాష్ట్ర, జిల్లా, సమితి. గ్రామస్థాయిలలో ఏర్పడిన ప్రజారక్షణసంఘాల బాధ్యతని—వారు వెంటనే తగినవ్యక్తిని కొని ధరల పెరుగుదలను అరికట్టవలసినదిగా విజ్ఞప్తిచేయుచున్నాను

—బంగారు రామిరెడ్డి [అధ్యక్షుడు
తాలూకాకాంగ్రెసుకమిటీ ఉరవకొండ]

* * *

ధరల కంట్రోలు విధానం

ఆర్యా, ఆహారపదార్థుల ధరలు కంట్రోలు చేయుట ఏ దుర్ముహూర్తమున నిర్ణయింపబడినదోగాని ఫలానవస్తువులు ధర కంట్రోలు అనుటే వాటి ధరలు ఆకాశమును అందుకోవడము సరుకు దాగిపోవడము మొదలినుంతీ జరుగుచున్నది. ప్రభుత్వము తన ప్రకటనలు ప్రచారాలకు తెచ్చు ప్రయత్నమునకు దిగువన్నటికి గదిలోనూ వేరుచేల గదిలోపేసెదరు. మధ్యతరగతి ప్రజలు నష్టపడెదరు. చక్కెర కంట్రోలు ధరకు దొరకుట దుర్లభమయిపోయినది. చక్కెరధర కంట్రోలు అనుటకు ముందు ధర ఎక్కువగనుబేకరుగ అడిగినంత సర్కు దొరకుచుండేది. ఒక కె. జి. ధర 2/ రూ. లు మొదలు 5/రూ లు వర్కు యున్నదట. చక్కెరకోసము ప్రజలు ఇబ్బంది చెందుచున్నారు. అట్లనే ముద్రణ ధరలకుకూడ గుడ్డలు లభ్యము కావడంలేదు. కంట్రోలు వల్ల ప్రజలకు కొంతసౌకర్యమున కలుగుచున్న ఇబ్బందులు అనుభవాన్ని గుర్తించుకొని ప్రజలకు ఇకముందయిన తొందరలు [illegible] కుంటకు తగుచర్యలు తీసుకోవ[illegible] త్తమువారికి [illegible]
(సమాధానం) [illegible]

* * *

[illegible] కంట్రోలు ఫలితాలు

ఆర్యా, చక్కెరకు గరిష్ఠధరలు నిర్ణయిస్తు ప్రభుత్వం చేసిన ప్రకటన వెలువడి రెండు వారాలు కావస్తున్నను సదరు ఉత్తరువులు అమలుకు వచ్చినట్లు కానరావడం లేదు. మార్కెటులోని చెక్కెర యూపత్తు చీటి బజారులోకి వెళ్ళింది. విపరీతమైన ధరలు పెట్టి దొంగదాటున వాడకమందార్లు చెక్కెర కొనవలసిన దుస్థితి యేర్పడినది. కంట్రోలు అంటేనే బ్లాక్‌మార్కెటు అనేది వెలబడివుంటుందనేది అందరికీ తెలిసినదే. పండికి సరియైన యేర్పాట్లు ముందుగనే చేసుకొనకపోవటము ధరలు నిర్ణయించినంత మాత్రాన సరిప

కొత్తరైల్వే మండలాల ఏర్పాటుకు ఆలోచన

హైదరాబాద్ ప్రధాన కేంద్రం కాకుండా మైసూర్, మహారాష్ట్రల ఎదురు ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, మే 11: మరో రెండు రైల్వేమండలాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను రైల్వే శాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఒక ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ చాలకాలంగా కోరుతున్నది. ఇది ఇలా ఉండగా దక్షిణ, ఉత్తర రైల్వేల పని భారాన్ని తగ్గించవలసిన ఆవశ్యకత, ఈ ఆలోచనను ఇప్పుడు రంగంలోకి తీసుకువచ్చింది.

6100 మైళ్ళ రైలు మార్గం ఉన్న దక్షిణ మండలం, దేశంలోని పెద్ద రైల్వే మండలాలలో రెండవది. 6300 మైళ్ల రైలుమార్గమున్న ఉత్తర మండలం అన్నింటికంటె పెద్దది. ఈ మండలాలు 4 వేలు కి.మీ. మధ్య ఉంటే సమర్థంగా నిర్వహించే వీలుంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

దక్షిణ రైల్వేలోని హుబ్లీ, గుంటకల్ డివిజన్లను, కేంద్ర రైల్వేలోని షోలాపూర్, సికింద్రాబాద్ డివిజన్లను, నాగపూర్ డివిజన్‌లోని కొంత కేంద్ర రైల్వే(ప్రాంతాన్ని, నాగపూర్ డివిజన్‌లోని మిత్రం అగ్నేయరైల్వే ప్రాంతాన్ని చేర్చి ఒక రైల్వేమండలాన్ని వ్యవస్థీకరించాలని ఒక ప్రతిపాదన సూచిస్తున్నది. ఈ మండలం, ఆంధ్ర, మైసూర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్—నాలుగు రాష్ట్రాల నుండాపోతుంది.

హైదరాబాద్ ప్రధానకేంద్రంగా రైల్వే మండలం ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ కోరుతుంటుంటే మైసూర్, మహారాష్ట్రలు గూడా అదేవిధంగా కోరుతున్నట్లు తెలుస్తున్నది. ఈ కొత్త రైల్వేమండలానికి హైదరాబాద్ ప్రధాన కేంద్రం చేయాలని మైసూర్ ప్రతినిధుల కోరుతున్నారు. ఖనిజ ఎగుమతులకు గోవా రేవుదగ్గరలో ఉండటాన్ని బట్టి పరిశ్రమిక వనరులతో పాటు కాలాపాలలగా ఉంటుందని వీరి వాదం.

ఇక మహారాష్ట్ర ప్రతినిధులు, యీ ప్రధాన కేంద్రాన్ని నాగపూర్‌లో పెట్టాలని సూచిస్తున్నారు. నాగపూర్, వెనుకటి ప్రాముఖ్యాన్ని కోల్పోయినందువల్ల కనీసం రైల్వే మండల ప్రధాన కార్యాలయాన్నైనా ఏర్పాటు చేయటం ఉచితమని వీరు కోరుతున్నారు.

ఉత్తర రైల్వేలో పని వత్తిడిని తగ్గించే నిమిత్తం, వచ్చే ఉత్తర, పశ్చిమరైల్వేల నుంచి కొన్ని ప్రాంతాలను వేరుచేసి యింకో కొత్త రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

తొలి డీసెల్ రైలింజన్

నిర్మాణం త్వరలోపూర్తి

న్యూఢిల్లీ, మే 11: చిత్తరంజన్ రైలింజన్ల ఉత్పత్తి ఫ్యాక్టరీ త్వరలో తొలిడీసెల్ రైలింజను, తొలి ఏ. సి. కరెంటు రైలింజను నిర్మాణాన్ని పూర్తిచేస్తుందని అనుకుంటున్నారు.

ఈ డీసెల్ రైలింజన్‌ను వచ్చే ఏడాది ప్రారంభంలో రైలుకు అమరుస్తారు.

ఈ ఫ్యాక్టరీ 21 డి. సి. కరెంటు రైలింజన్ల నిర్మాణాన్ని దాదాపు పూర్తిచేసింది. ఏ. సి. విద్యుత్ రైలింజన్ల నిర్మాణానికి పూనుకున్నది. తొలి ఏ. సి. విద్యుత్ రైలింజన్ నిర్మాణం కొద్దినెలల్లో పూర్తి కాగలదు.

(పాంతీయరైల్వేలు, రైల్వే సెక్షనల్ జనరల్ మేనేజర్లు, రైల్వేబోర్డు రెండురోజులపాటు సమావేశమై రైలు రవాణాభివృద్ధిని గురించి సమీక్షించారు. ఆసమయంలో ఈ సమాచారం వెల్లడయ్యింది. సమావేశం నిన్నటితో ముగిసింది.

కేంద్ర రైల్వేమంత్రి, సర్దార్ స్వరణ్ సింగ్, సహాయమంత్రి, శ్రీ ఎస్. వి. రామస్వామి ఈ సమావేశానికి హాజరయ్యారు.

కాన్పూరులో నెహ్రూ

కాన్పూర్ మే 12: ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం ఇచటికి వచ్చారు చకేరి విమానాశ్రయంలో వారికి యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా, రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ మహావీర్ ప్రసాద్, మేయర్ ఇందర్‌సింగ్, ప్రముఖ పౌరులు స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ కారులో సర్క్యూట్ భవనానికి వెళ్ళారు. తోవలో అనేకవేల వారికి వందలాది పిల్లలతోసహా అనేకులు స్వాగతమిచ్చారు.

కాంగ్రెస్‌వారులను హెచ్చరికచేస్తూ ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు సంస్థలో వ్యక్తులను ఉబ్బివేయడానికి ధనము వినియోగాన్ని శ్రీ నెహ్రూ విరసించి ఈ ధోరణివలన కాన్పూరునగరములో కాంగ్రెసు అప్రతిష్ఠ పాలైందన్నారు.

"కాంగ్రెసుకు మంచిబలమైన, ప్రజాస్వామ్యజాతిని నిర్మించగలిగేవంత మరొకటి లేదు. ప్రతివక్తలు దేశము క్లిష్ట పరిస్థితిలో వుండగా కాంగ్రెసును దుయ్యబట్టడము ప్రారంభించాయి. అల్పబుద్ధులు బ్రహత్ సమస్యలను పరిష్కరించలేరు. ఉద్రేకములు, నినాదాలద్వారా సమస్యలు పరిష్కారమగవు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

రాష్ట్రంలో వచ్చే ఆదివారము జరుగనున్న ఉపఎన్నికలుగూర్చి ప్రస్తావిస్తూ కాంగ్రెసు పోరాడి విజయం సాధించవలసినపోందని, నెయ్యిఎన్నికల్లో గెలిచి పని నిచ్చాంతలకు కట్టుబడి స్థిరముగా వుండకపోతే అభివృద్ధి పొందజాలమని శ్రీ నెహ్రూ చెప్పారు.

చైనాతో సంఘర్షణ దీర్ఘకాల వ్యవహారముగా 'ప్రధానమంత్రి పర్యవేక్షించి సైనికముగా ఆర్థికముగా బలపడటము అవసరమని అన్నారు. "సరిహద్దుల్లో పోరాటము లేనంతమాత్రాన సమస్య తీవ్రత తగ్గినట్లు కాదు. దురాక్రమణ ద్వారా ఫలితం సాధించాలని చైనా పట్టుదలతో వుంది." అని చెప్పారు.

భారత — పాకిస్తాన్ సంబంధాలు గూర్చి చెపుతూ చైనాతో పోలీపడుతున్నాయని చెప్పి భారతదేశము పాకిస్తాన్ తెచ్చే వత్తిడుకు లొంగదని, ఎన్ని చిక్కులను ఎదుర్కోనవలసి వచ్చినా మన ప్రాథమిక దృక్పథానికి విన్నముగా వుండే దానినే మనము అంగీకరించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

కెన్యాలో విదేశీద్రవ్యం పెట్టుబడికి ప్రోత్సాహం

నైరోబి, మే 12: విదేశీ ద్రవ్యంపై కంట్రోలును విధించే ఉద్దేశము తమకులేదని కెన్యా ఆఫ్రికన్ జాతీయ యూనియన్ (కాను) ప్రకటించింది. తాము అధికారములోకివస్తే విదేశీ పెట్టుబడిదారులకు ప్రోత్సాహమిస్తామని శ్రీ జోమో కెన్యాట్టా పార్టీ కూడా ప్రకటించింది.

తిరునల్వేలికన్యాకుమారి రైలు మార్గం

న్యూఢిల్లీ, మే 12: 4వ ప్రణాళికా కాలాంతానికి మద్రాసు రాష్ట్రములోని కన్యాకుమారి నుండి తిరునల్వేలికి సదాసరి రైలు మార్గము వేయబడుతుంది. రైల్వే మంత్రిత్వశాఖ ఇందుకుగాను రు.300000లు మంజూరుచేసింది. 110 మైళ్ళువుండగల ఈ రైలు మార్గానికి సంబంధించిన ప్రాథమిక సర్వే ఈవేడాది పూర్తి కావలసి వున్నది. ఈ రైలు మార్గాన్ని కన్యాకుమారి నుండి త్రివేండ్రమ్‌కు విస్తరించేందుకు ఒక తాత్కాలిక కార్యక్రమం కూడావుంది. —నా.ఫెన్.]

ఎగువ ఈజిప్టులో మఘూగా అనేచోట నైలునదిమీద తీరానికి 20 గజాల దూరంలో ఈమధ్య ఒక పడవ మునిగి అందులోని 200 మంది ప్రయాణికులు మరణించారు. తన కుటుంబాన్ని కోల్పోయిన ఒక ఈజిప్టు పౌరుడు నదీతీరంలో కూర్చుని దుఃఖిస్తున్న చిత్రం. — యు. పి. ఐ.]

సరిహద్దు వివాదం శాంతియుతంగా తేలకపోతే బాధ్యత చైనాదే—గోవా భవిష్యత్తు

అఫ్‌గన్ రాజు విందు సందర్భంలో రాధాకృష్ణన్ స్పష్టీకరణ

జహీర్ షా సూచనకు జవాబు

కాబూల్, మే 12:

చైనాతో ఏర్పడిన తగాదాను గౌరవప్రదమైనవిధంగా పరిష్కరించుకునేందుకు భారత్ సదా సిద్ధంగానే ఉంది, అని భారత రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నే డిక్కడ చెప్పారు:

అఫ్ఘనిస్తాన్‌రాజు శ్రీ మహమ్మద్ జహీర్‌షా రాజప్రాసాదం 'దల్‌కుషా'లో తమ గౌరవార్థం చేసిన విందులో మాట్లాడుతూ డా. రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"శాంతియుతంగా తగాదా పరిష్కారం జరగకపోతే, అందుకు కారణము భారత్‌యొక్క అనిష్టమేనని ఏమీయుండదు. శాంతియుతంగానే పరిష్కారమును కాపాడవలే మేము చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాము. గౌరవప్రదమైన పరిష్కారానికి మేము ఎప్పుడూ సిద్ధమే. అలా పరిష్కారముగాకపోతే అందుకు కారణము భారత్ అయిష్టమనేది ఏలాటిది వుండదని మీకు గట్టిగా చెబుతున్నాను. సాధ్యమైనంత వరకు స్నేహపూర్వకంగానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ ఇష్టపడుతున్నది. శాంతిపరిరక్షణే దీక్ష వహించిన, పెద్ద పెద్ద వివాదాలన్నిటిని గౌరవప్రదమైన పరిష్కారానికై శాంతియుత పద్ధతులను అవలంభించడమే శ్రేయంగా పెట్టుకున్న దేశం భారత్. అదే మా విధానం. ఈ వివాదం పరిష్కారానికి కూడా మేము నేరేమార్గ మవలంబించ దలచలేదు.

బాండుంగ్ సమావేశంలో ఆమోదించబడిన సూత్రాలు, మేము ప్రవచించిన పంచశీల, అంతర్జాతీయ వ్యవహారాల విషయంలో భారత్‌కు మార్గదర్శకంగానే వుంటాయనడంలో సందేహంలేదు, ఆఫ్రేషియా సుస్థిరతను పెంపొందించడానికి మాత్రమేగాకుండా ప్రపంచశాంతికై కూడా మేము చేయవలసిందంతా చేస్తాము."

అంతకు ముందు అఫ్ఘనిస్తాన్ రాజు శ్రీ జాహిర్‌షా మాట్లాడుతూ, కొంచెము సుహృద్భావపూర్వకంగా వ్యవహరిస్తే, సంప్రతింపులద్వారా తగాదా పరిష్కారం సుసాధ్యమేనని విశ్వసిస్తున్నామన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: భారత—చైనాలమధ్య ఇటీవల ఏర్పడిన ఉద్రిక్తత మమ్మల్ను అందోళన పరచింది. భారత, చైనాలు రెంటితోను అఫ్ఘనిస్తాన్ స్నేహంగా ఉంటున్నది. భారత చైనా దేశాలమధ్య ఉద్రిక్తఫలితంగానంతరం చినసంఘటనల ఈక్కడ మాకు ప్రగాఢ దుఃఖాలను కల్గించాయి. నేడు రెండుదేశాలు సరిహద్దుసమస్య పరిష్కారానికి శాంతియుత పద్ధతులను కోరుతున్నాయి. కొంచెము సుహృద్భావపూర్వకముగా వ్యవహరిస్తే సంప్రతింపుల ద్వారా పరిష్కారము కుదుర్చుకోవడం కష్టసాధ్యమేమీ కాదు. ఇలాంటిసమస్యల పరిష్కారానికి ఇదే మంచిపద్ధతి.

ఈ సమస్యా పరిష్కారాలకి బాండుంగ్ సమావేశ సూత్రాలు, ఆఫ్రేషియా సుస్థిరతా ధ్యేయము మనస్సులో పెట్టుకొని వ్యవహరించాలని, బాండుంగ్ సమావేశశాలమధ్య స్నేహసౌరభాన్ని భగ్నపరిచే సంఘటనలను జరుగనివ్వరాదని మేము హృదయపూర్వకముగా కోరుతున్నాము.

ప్రజల బహుకక్షివితాన్ని సంపన్నవంతము చేయడము, జీవన ప్రమాణాలను పెంపొందించడము అఫ్ఘనిస్తాన్ యొక్క తక్షణ అవసరమని మేము యొక్క ముఖ్య ధ్యేయము." భారత్‌పరి సైనిక కూటాలలో అఫ్ఘనిస్తాన్ చేరకుండా వుండటాన్ని భారత్ మెచ్చుకున్నదనీ, ప్రపంచశాంతి స్థాపనకు ముందే ఏకైక విధానమని డా. రాధాకృష్ణన్ అన్నారు. స్నేహపూర్వకంగా తమకు ఇచ్చిన స్వాగతానికి డా. రాధాకృష్ణన్ రాజుకు కృతజ్ఞతాభివందనలు తెల్పారు.

సంజీవరెడ్డికి స్వర్ణోత్సవం

జూన్‌లో జరపాలని నిర్ణయం

హైదరాబాద్, మే 11: పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య అధ్యక్షులుగావున్న ముఖ్యమంత్రి డాక్టర్ సంజీవరెడ్డి స్వర్ణోత్సవాల సంఘం వుత్సవాన్ని జూన్ మధ్యలో హైదరాబాద్‌లో జరపాలని నిశ్చయించారు. వుత్సవాలను భారీగా జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భమున శ్రీ సంజీవరెడ్డికి రు 50 వేలు సమర్పించుటయేగాక 5 వేలమంది పేదలకు అన్నదానము కూడా చేయదలచారు. సంపూర్ణముగా సహకరించి వుత్సవాలను జయప్రదము చేయవలసిందిగా సంఘం కార్యదర్శి శ్రీ ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు.

కెనడాకు అణ్వస్త్రాలు

అమెరికాతోత్వరలో చర్చలు

హేన్‌పోర్ట్, మసాచుసెట్స్, మే 12: అమెరికా ఇచ్చగల అణ్వస్త్రాలను కెనడా స్వీకరించడంపై ఉభయ ప్రభుత్వాలు దాదాపు వెంటనే చర్చలకు ఉపక్రమించగలవని అమెరికా అధ్యక్షుడు కెనెడీ, కెనడాప్రధాని లెస్టర్ పియర్సన్ నిన్నటికిక్కడ ప్రకటించారు.

రెండురోజుల చర్చల ముగించిన సందర్భంలో చేసిన ఆ ప్రకటనలో ఉభయపక్ష రక్షణ ఏర్పాట్లు వీలైనంత కట్టుదిట్టంగా చేసేందుకు, పరిస్థితులబట్టి మార్పులు చేసేందుకు తాము అంగీకరించినట్లు తెలియజేశారు.

కలకత్తాకు వినోబా

బావేరాక

కలకత్తా, మే 12: భూదాన నాయకుడు ఆచార్య వినోబాభావే ఇవాళ ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు వారికి అఖండస్వాగత మివ్వబడింది. వినోబాజీ ప్రభుత్వ అతిథిగా వుంటున్నారు.

రవీంద్ర శరణిచేరగానే ఒకసభలో మాట్లాడుతూ కలకత్తా రావడంపాలా సంతోషముగా వుందనీ రేపు గంగాసాగర్ వెడతామని ఆచార్య వినోబా చెప్పారు ఆయుధాలకంటే విశ్వమానవ ప్రేమశక్తివంతమైనదనే భావానికి ప్రపంచము మళ్లినట్లు చెప్పారు.

ప్రజాభిప్రాయానికి కేంద్రం మన్నన: మొరార్జీ హామీ

పాండిచ్చేరి, మే 11: గోవా ప్రజలు క్రమంగా తమ భవిష్యత్తును నిర్ణయించుకొనగలుగుతారని కాని భవిష్యత్తును నిర్ణయించటంలో ప్రజల అభిమతాన్ని కేంద్రప్రభుత్వం మన్నిస్తుందనీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

గోవా ఆర్థికాభివృద్ధికి సమైక్యంగా కృషి చేయవలసినదిగా గోవన్లను ఆయన ఉద్బోధించారు.

గోవాలో మూడురోజులపాటు పర్యటించే నిమిత్తం ఆర్థికమంత్రి నిన్న యిక్కడికి వచ్చారు. గోవన్లు ఎదుర్కొంటున్న చిక్కులు తమకు తెలుసుననీ, వాటి యిబ్బందులు తీరుటానికి సమస్త చర్యలు తీసుకుంటున్నామనీ శ్రీ దేశాయ్ తెలియజేశారు.

గోవా ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడకర్ ఈ సభకు అధ్యక్షత వహించారు. గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ టి. శివశంకర్, ముఖ్య కార్యదర్శి శ్రీ శేర్వాంజెక్ ప్రభృతులు హాజరైనారు.

వర్తకులను నేరస్తులుగా చూచే ధోరణి ప్రభుత్వానికి తగదు

రాష్ట్ర వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. దత్తు హెచ్చరిక

బందరు, మే 10 "పెద్దరేవు విశాఖపట్నంలో రోజుకు 1200 టన్నులు ఎగుమతి జరిగితే చిన్నరేవు నా బందరులోరోజుకు 600 టన్నులు ఎగుమతి చేయటం జరిగింది, దీని వల్ల ఈ వ్యాపారస్తులకు మంచి లాభకరమని, అయితే బందరు రేవుకువచ్చిన స్టీమరుకు ఎప్పుడు లోడింగు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితికూడా వుంటున్నదని, చిన్నరేవుల అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపటంలేదని, కేరళలో చిన్నరేవులు అధిక సంఖ్యలో వుండటమేగాక, అక్కడి కూడా అభివృద్ధిజరిపి పనులు సాగిస్తున్నారని, బందరురేవు అభివృద్ధికి కృష్ణాజిల్లా వాణిజ్యమండలి చేస్తున్న కృషి ప్రశంసనీయమని విన్న సాయింత ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. ఎస్. దత్తు తమ గౌరవార్థం వాణిజ్యమండలి ఇచ్చిన తేనీటి విందులో చెప్పారు.

స్థానిక హోల్‌సేలు కమీషన్ వర్తకసంఘం, స్టేషనరీ ఫాన్సీ వర్తకుల సంఘం, ఉడతు వెంకట్రావు, వాణిజ్యమండలివారు, విశిష్టులిగా వినతిపత్రాలు దత్తుకు యిచ్చారు. వీటికి సమాధానంగా శ్రీ దత్తు పైవిధంగా చెప్పారు.

శ్రీదత్తు ఇంకా ఇలా చెప్పారు "బందరు-విజయవాడ బ్రాడ్‌గేజ్ లైను మార్చువల్ల వాణిజ్య నష్టపరం పెరుగుతుందని అంతా ఆశించినా, లైను పూర్తయ్యాకా, లోగడ మీటరు గేజులో ఇచ్చినదానికంటె ఎక్కువ తగ్గిపోయేస్థితియం. ప్రత్యేక రైల్వేమండలం నికింద బాదు కేంద్రంగా నిర్వాటుకు కేంద్రం ఆలోచిస్తున్నది. అప్పుడు ఈవిధంగా తీరవచ్చు."

అమ్మకంపన్ను—ప్రభుత్వ విధానాలను గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు — లోగడున్న చట్టంవల్ల వ్యాపారస్థులు బాధలు పడుతున్నారని రాష్ట్రవ్యాప్తి ఆందోళన జరిగినది. శ్రీ లోకనాథన్ ఈచట్టం గురించి తయారుచేసిన నివేదిక వర్తకులకు మరింత బాధలు తెచ్చింది. ఈ నివేదికనే చట్టంరూపంలో ప్రభుత్వం తేలోతుంది సరిగా పరిశీలన చేసేందుకుకూడా వీలులేని స్థితిలో ప్రభుత్వం చట్టం చేయబోతున్నది. ఇందుకు వర్తకసంఘాలు అరదోళన చేసినఫలితంగా సెలక్టుకమిటీ ఏర్పడింది. ఫెడరేషనుకూడా వర్తకుల బాధలు తగ్గించేందుకు చేతనైన కృషిచేస్తుంది.

కొత్త అమ్మకపున్ను చట్టంలో — వివిధ తరగతులకు చెందిన వర్తకులు ఎదుర్కొనే విషయాలను గురించికూడా శ్రీ దత్తు వివరించారు. వీనమస్యలన్నా పరిష్కరించుకొనటానికి మనలో ఐక్యత అవసరమని, వర్తకులంతా వాణిజ్యమండలిలోచేరి గట్టి ప్రయత్నాలు చేసేందుకు కృషిచేయటం అవసరమని సలహాయిచ్చారు.

సమ్మెగడేత పెద్దఎత్తున జరుగుతున్నదని ప్రభుత్వం ఆరోపణచేస్తున్నదన్న విషయం గురించి మాట్లాడుతూ, ఇది అన్నిశాఖలలో రంగాలలోకూడా జరుగుతున్నదన్నారు. పాత చట్టంలో ఒకటిన్నరేట్లు పెనాల్టీవుంటే కొత్తచట్టంలో అది 7 రెట్లకుపెంచి అమలు చేయడానికి ప్రజాప్రభుత్వం పూనుకున్నదని ప్రభుత్వానికి జీతాలు తీసుకునకుండా పన్నులు వసూలుచేసిపెట్టే వర్తకవర్గాన్ని గౌరవించాలుగా చూడకపోగా, నేరస్థులుగా చూడటం నేడు జరుగుతున్నదన్నారు. వర్తకులోకం ఈ బాధలు పరిష్కారమార్గాలకు సరైన వృత్తి ఐక్యతతో చేయుటమేగాక, ప్రజాసానుభూతి సంపాదించటంకూడా అవసరమన్నారు.

ధరలు నిలకడగా ఉంచాలనే ప్రభుత్వం, మరోవైపున వివిధ రూపాలలో ఇతరవస్తువులు విపరీతంగా పెంచుతున్నదని, దీనివల్ల ధరలు ఎక్కడ ఎలావుంటుందో అర్థంకాదని చెప్పారు. అమెరికా అధ్యక్షులు కెన్నెడీ ఇక్కడ పన్నులు లగ్గించి వర్తకవాణిజ్యాలు పోత్సహించగా ఇక్కడ ఈపన్నులకుతోడు నిర్బంధ భీమా పద్ధతికూడా ఒకటివచ్చిందని, ఈ సమస్యల పరిష్కారాలకు సంఘాలు బలపరుచుకుని, ఫెడరేషనుకు అనుబంధంగావుండ నిశ్చయ మార్గాలద్వారా పనిచేయగలం అని దత్తు సలహాచెప్పారు.

ఆంధ్రాబ్యాంకు తరలింపునకు ఎడ్వైజర్ సిద్ధంగా లేరని, బ్యాంకు స్థాపకుల ఆశలకు విరుద్ధంగా ఏమీ జరగదని, బందరులోనే రిజిస్టరు కార్యాలయం వుంటుందని, పరిపాలనా సౌకర్యంకొరకు కొన్నిశాఖలు మాత్రమే హైదరాబాదుకు మార్పు జరుగుతాయని, ఈ విధంగా జరిగిన కొన్ని బ్యాంకుల పేర్లను ఈ సందర్భంలో చెప్పారు. బందరు గొప్పతనాన్ని బ్యాంకు కాపాడుతుందని, రిజిస్ట్రార్ కార్యాలయం బందరులోనే వుంటుందని, అలాగే ఇతర అభిప్రాయాలున్నవారు తమ అభిప్రాయం మార్చుకోవలసినదిగాను, హైదరాబాదులో రెండున్నరకోట్లు డిపాజిట్లు వున్నాయని, ఇంకా అభివృద్ధిజరిగే అవకాశాలనేకం వున్నాయని, బందరుకు ప్రాధాన్యత యిచ్చే నిమిత్తం బ్యాంకు ఎప్పుడు మరవదని శ్రీదత్తు అన్నారు (శ్రీదత్తు ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్లు బోర్డు అధ్యక్షులు) బందరులోగూడా బ్యాంకుకు భవనము నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయి కూడా నీరుగెప్పారు.

మండలి కార్యదర్శి శ్రీ ఆర్. డి. యల్ నరసయ్య మాట్లాడి వందనసమర్పణ చేశారు.

హోమియోపతిబోర్డు 'బి' తరగతి పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 11: 'బి' తరగతి వైద్యులకు 1963 మార్చిలో హోమియోపతి మండలి నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు:

మొదటి తరగతి (ప్రతిభాక్రమంలో): 12 79 110 59 929 114 32 80 980 968 61 90 151 988 78 60 120 1003 131 74 133 52 945.

పాసు: 4 23 29 31 47 55 64 71 75 81 84 92 93 95 106 108 119 127 135 137 138 142 146 148 149 150 156 158 930 954 961 970 989.

పూర్తి చేసినవారు: 26 27 40 62 94 97 117 118 122 940 950 952 966 979 999.

మెటీరియా మెడికాలో: 5 7 8 13 21 33 36 37 42 43 45 50 58 65 67 69 72 73 77 85 105 124 126 (ఎ) 136 143 145 155 956 957 973 మరియు 1001.

థెరాపాటిక్సు: 3 5 10 11 18 24 28 30 34 35 43 44 72 104 109 125 126 (ఎ) 129 130 139 141 143 144 147 152 933 938 942 949 951 953 956 967 969 983 996 1004.

హోమియో స్టిప్‌టెన్సు: 3 5 7 8 11 13 21 28 33 34 37 42 43 45 48 50 51 58 65 68 69 72 73 76 77 85 96 109 129 134 136 139 141 143 144 147 152 155 933 934 964 969 978 1001.

ఆర్గనాన్, ఫిలాసఫీ: 3 7 10 11 14 15 17 18 19 22 24 28 30 33 34 35 37 38 45 48 49 50 51 58 65 67 69 73 76 77 85 104 107 109 126 (ఎ) 129 136 139 144 147 152 153 933 934 936 942 944 948 953 964 969 978 983 984 997 1001 1004.

కృష్ణప్ప విడుదల

మెంగుళూరు, మే 12: నిన్న దక్షిణ కెనరా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. హెచ్. కృష్ణప్పను బళ్ళారి సెంట్రల్ జైలు నుండి విడుదలచేసినట్టు ఇచటి జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయానికి తంతివచ్చింది. భారత రక్షణ నిబంధనల కింద కృష్ణప్పను గత నవంబర్ 27వ తేదీన నిర్బంధంలో తీసుకున్నారు.

రాజధాని వార్తలు

పరిశ్రమల విస్తరణ ఉద్యోగులకు శిక్షణ

అయిదవవరస తరగతులు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 10: ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామపరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు రాజేంద్రనగర్ ఖాదీ గ్రామోద్యోగవిద్యాలయంలో సమాజ వికాసశాఖ పరిశ్రమల విస్తరణ ఉద్యోగులకు తయిదవవరస శిక్షణతరగతిని ప్రారంభించారు.

ఈ తరగతులకు పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ మణిపూర్ ప్రభుత్వాలు పంపిన 30 మంది పోజరవుతున్నారు. 1960లో ప్రారంభమైన ఈ విద్యాలయములో నాలుగుజట్లలో 166 మంది పరిశ్రమల విస్తరణ ఉద్యోగులు శిక్షణపొందివున్నారు. ఏడుమిదినెలలపాటు ఖాదీ, గ్రామపరిశ్రమలకమిషన్ గుర్తించిన పరిశ్రమలలో శిక్షణ ఇస్తారు. వీటిలో ఎడుకుటు, నేత, సూ నేగానుగ తోళ్లపరిశ్రమ, ఇండుసారి పరిశ్రమలు వున్నాయి.

తరగతులను ప్రారంభిస్తూ ప్రజలలో ఇద్దరు మనస్తత్వము ఏర్పడేట్టు మాడాలని అన్నారు. దేశములో ప్రజలకు కావలసి ఇద్దరు తక్కువ అయితే మిల్లువస్త్రాలను ఎగుమతి చేయవచ్చని అన్నారు. గానగ పరిశ్రమ విలబడాలంటే ఎక్సయిజుసుంకము తీసివేయాలని చెప్పారు.

భాషావివాదము జాతీయసమైక్యతకు ఆరిష్టసూచకముగావుందని అంటూ భాషాప్రాతిపదిక భావనమైక్యత పెంపొందుటకు బదులు జాతీయసమైక్యత దెబ్బతింటున్నదనీ, రాష్ట్రాలను పరిపాలనా సౌకర్యముద్రష్ట్యా భాగాలుగా విభజించడము మంచిదని శ్రీ పి.తిమ్మారెడ్డి చెప్పారు. హిందీని జాతీయభాషగా చేయుటలో తొందరకూడదని, హిందీయేతర ప్రాంతాల వారెక్కడి వత్తిడి పనికిరాదని అన్నారు.

కాలిబాటుపై మెట్లు: మెడికల్ హాలు పిటిషన్

హైదరాబాదు, మే 12: కాలిబాటపై నిర్మించిన మెట్లను పడగొట్టవలసిందిగా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఉత్తర్వు చెల్లనేరదంటూ జవహర్‌లాల్ రోడ్డు, సిద్దిఅంబర్ బజారులోని జగదీష్ మెడికల్ హాలువారు దాఖలుచేసిన రిట్ సిటీ సివిలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ (జి. చంద్రశేఖరశాస్త్రి అంగీకరించారు.

కార్పొరేషనువద్దనుండి అన్నలాన్ని కీలుకు పుచ్చుకున్న తర్వాతనే మెట్లను నిర్మించటం జరిగిందని కార్పొరేషనుకు సక్రమంగా అర్జీ చెల్లిస్తున్నానని ఇది దురాక్రమణ క్రిందికి రాదని వాది తెలియజేశారు.

మెట్లను పడగొట్టకుండా ఆపుదల చేయవలసిందిగా కూడా న్యాయమూర్తి ఉత్తర్వు లిచ్చారు.

వాదితరపున వ్యాయవాదులు శ్రీ సి. వి. సారథి, శ్రీమతి బి. జయశ్రీ సారథి వాదించారు.

నల్గొండ జిల్లాలో రక్షణప్రచార కృషి

హైదరాబాదు, మే 12: వార్తా పత్రికలు, రేడియో, చలనచిత్రాలు, ప్రదర్శనములు మున్నగునవి మా ప్రచార సాధనాల ద్వారా సమాచార ప్రజా సంబంధాల శాఖ 1962-63 లో నల్గొండజిల్లాలో ప్రణాళిక రక్షణ ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయటానికి తీవ్రకృషిని జరిపింది. 1962-63 లో నల్గొండజిల్లాలో 6.20 లక్షల మంది ఈశాఖ నిర్వహించిన బహిరంగసభలు, నాటకప్రదర్శనలు, చలనచిత్ర ప్రదర్శనలు మున్నగు వాటికి హాజరయ్యారు. ఎక్కువమంది నిరక్షరాస్యులు కాబట్టి ప్రచారసాధనంగా చలనచిత్రాలను విరివిగా ఉపయోగిస్తున్నారు. వివిధ సమాజవికాస బ్లాకులోల్లో 251 చలనచిత్ర ప్రదర్శనలను కావించారు.

ప్రణాళికా ప్రచారానికి గేయ నాటక బృందం

హైదరాబాదు, మే 12: ప్రణాళికా ప్రచారపథకం క్రింద నల్గొండజిల్లాకు గేయ నాటకబృందం ఏర్పాటుచేయబడింది.

జాతీయరక్షణ కథాంశంగాకల కొత్తనాటకాన్ని తయారుచేశారు. చైనా వ్యతిరేక ప్రచారానికిగాను ఈ బృందం ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నది.

కేవలం కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గేయనాటక సదస్సును నిర్వహించారు. అందులో జాతీయరక్షణ కథావస్తువుగా ల నాటకాలనే పోటీకి స్వీకరించారు.

నల్గొండలో జిల్లా సమాచారకేంద్రాన్ని నెలకొల్పారు. అచట మన ముఖ్యపాలకులు చూడదగిన స్థలాలనుగూర్చి ప్రదర్శిస్తున్నారు. రోజుకు ఈ కేంద్రాన్ని సందర్శిస్తున్న వారిసంఖ్య సగటున 200.

సీతారామయ్యకు సన్మానం

హైదరాబాద్, మే 12: బహుభాషల్లో స్థిరనివాసం ఏర్పరచుకున్న ఆంధ్రశాస్త్రజ్ఞుడు, డా. సీ. సీతారామయ్యకు నేడిచట కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో బహిరంగ సన్మానం జరుపబడింది.

డా. బి. రామకృష్ణారావు ఎం. పి. అధ్యక్షత వహించారు. వారు శాస

సిద్ధాంతాల సంఘర్షణే భారత్ చైనాలపోరాటం

ఆచార్యభావే వివరణ: సైన్యప్రయోగాన్ని గాంధీజీయే సమర్థించారని ప్రకటన

కలకత్తా, మే 12:

భారత చైనాలమధ్య బయలుదేరిన ప్రస్తుత పోరాటం, నిజానికి మన దేశంలోని రాజకీయ సిద్ధాంతానికి చైనా కమ్యూనిజానికి మధ్యగల సంఘర్షణేనని ఆచార్య వినోబాభావే నే డిక్కడ తెలియజేశారు.

"చైనా విసిరిన పెద్ద సవాలది. ప్రజాస్వామికసామ్యవాదాన్ని భారతదేశం విశ్వసిస్తున్నది. శాంతియుతపద్ధతుల ద్వారాయించిన ఈ విధానం సర్వోదయానికి మారుపేరు ఈ విధానంజయప్రదమైనదనటంలో సందేహంఎంత మాత్రంలేదు" అని పత్రికావిలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ ఆచార్యభావే పేర్కొన్నారు.

భూదానోద్యమవాయకుడు కలకత్తా నగరాన్ని ప్రప్రథమంగా దర్శించటానికి వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, ప్రదేశ్‌కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ అతుల్య ఘోష్ పలువురు మంత్రులు ఇంకా అనేక అసెంబ్లీసభ్యులు ఆయనకు అఖండ స్వాగతం ఇచ్చారు.

చైనీయులు నైతిక ప్రాతిపదికపై మాత్రమే ఎదిరించటం సాధ్యమని మీరు భావిస్తున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా దీనికి అమోఘమైన ప్రజాధిపత్యాన్ని దేశంలో సృష్టించాలని ఆయన అన్నారు. పెద్దపెద్ద సైన్యాలను పెట్టుకొని ఉన్నంతవరకు శత్రువుపై వాటిని ఉపయోగించకుండా ఉండటం భావ్యంకాదు. గాంధీజీగూడా కశ్మీర్‌ను రక్షించటానికి సైన్యాన్ని ఉపయోగించటం ఉచితమనే తెలిపివున్నారు" అనిఆచార్యభావే చెప్పారు.

చైనాతో వివాదం తీవ్రమైన ప్రస్తుత వివాదం కేవలం తాత్కాలికమైనదిగా భావిస్తున్నానన్నారు.

తనకు ప్రధానమంత్రి నెహ్రూకు మధ్య ప్రధానాంశాలపై అభిప్రాయ భేదాలు పొడమాయనటం పరికారమన్నారు. కొన్ని ప్రధానాంశాల పరిష్కారమార్గాలను గురించి తనకు ప్రధానమంత్రికి మధ్య భేదాభిప్రాయాలు ఉంటే ఉండవచ్చునని కాని ప్రధానమైనవి గనుక అయితే అభిప్రాయభేదాలు ప్రధానమైనవి గనుక అయితే అవి పరిష్కృతిని విఘటీకరించటానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు

భూమి పంపిణీ

భూమి పంపిణీని గురించి మాట్లాడుతూ ఇంతవరకు పంపిణీ అయిన 11 లక్షల ఎకరాల్లోను 3 లక్షల హరిజనులకు వెళ్లిందన్నారు. భూదానం చెప్పుకోదగిన అభివృద్ధి సాధించినదనటం నిష్పక్షపాతం. ప్రప్రథమంగా హరిజనులకు పౌరహక్కులు లభించాయి" అన్నారు. భూమిని దానంచేసే వ్యక్తి గ్రహీత పేరుమగూడా సూచించేవ్యక్తి ఎవరు పాకిస్థాన్‌లో చక్కగా పనిచేస్తున్నదని, తాను త్వరలో పాకిస్థాన్ విడిచిపెట్టిన యూడు మాసాల తరువాతగూడా ఎంతో సత్కార్యం యింకా కొనసాగుతున్నటు వార్తలు వస్తున్నాయనీ ఆచార్య వినోబా భావే వెల్లడించారు.

దక్షిణాఫ్రికా న్యాయ మంత్రికివిశేషాధికారాలు

కోపెన్‌హేగన్, మే 12: 'ఎవరల్‌ల' నిరసనచట్టంబిల్లుమడక్షిణాఫ్రికాపార్లమెంట్ ఆమోదించింది.

అత్యంత కఠినవర్గ తీసుకునేందు కుద్దేశించబడిన యిలాంటి బిల్లు శాంతిసమయంలో యిదివరకెప్పుడూ పార్లమెంటు ఆమోదించి వుండలేదని ప్రభుత్వపక్షం పత్రికలుకూడ పేర్కొన్నవి.

అనుమానితులను విడుపకుండా 90 దినాల వరకు నిర్బంధములో వుంచేందుకు, నిర్బంధితులను రాజకీయ దగ్గరకుగాని, కుటుంబీకులను కలుసుకునేందుకుగాని పనివ్వకుండా వుంచేందుకు ఈ బిల్లు న్యాయశాఖమంత్రి అధికారాన్నిస్తుంది.

తమ శిక్షలను అనుభవించిన రాజకీయ ఖైదీలను నిరవధికంగా జైలులోవుంచే అధికారం కూడా ఈ బిల్లులో న్యాయశాఖ మంత్రికి ఇవ్వబడినది.

నివర్యకారవరిస్థితి దాపురిస్తున్నదనే భీతర్లయిన తెల్లవాళ్ళు భయపడుతున్నారని, నివర్యకారవరిస్థితి వెదుర్కొనేందుకు కోరే అధికారాలన్నీ డా. వెర్వోర్డ్‌కు ఇచ్చేందుకు తెల్లవాళ్ళయిన ఓటర్లు సిద్ధపడ్డారని పరిశీలకులు భావిస్తున్నారు.

మంత్రి హఫీజ్ ఇబ్రహీం

బిజ్నోర్ (యు.పి.), మే 11: అస్వస్థతకు లోనైన కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇప్పుడు కొంచెం బాగున్నారు. ఆక్సిజన్ వినియోగకర్గంలో వర్యటించటానికి వారు వెళ్ళారు. ఈ నియోజకవర్గంనుండి లోక్‌సభకు జరిగే ఉప-ఎన్నికలో శ్రీ ఇబ్రహీం, ఆచార్య కృపలానీ మధ్యకరు పోటీపడుతున్నారు. ప్రయాణ బడలికవల్ల వారు అస్వస్థత పాలైనట్టు బిజ్నోర్ సివిల్ సర్జన్ ప్రకటించారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad : 42703

యు. పి. లో 2650 ప్రైమరీస్కూళ్లు

లక్నో, మే 12: ఉత్తరప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలలో 2500 ప్రైమరీస్కూళ్లు జూలైలో ప్రారంభించబడుతవని, వీటిలో 1500 బాలురకు, 1000 బాలికలకుగాను ప్రారంభించబడుతవని తెలుస్తున్నది. పట్టణప్రాంతాలలో కూడా 150 ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించదలచారు. వీటిలో 80 బాలురకు, 70 బాలికలకుగాను ప్రారంభించాలని వుద్దేశము. తృతీయ ప్రణాళిక మొదటి రెండునంవత్సరాలు కాలములో ఉత్తరప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలలో 6500 ప్రైమరీ స్కూళ్లు బాలురకు, 2000 ప్రైమరీస్కూళ్లు బాలికలకు ప్రారంభించబడినవి. పట్టణ ప్రాంతాలలో బాలురకు 270, బాలికలకు 580 ప్రైమరీస్కూళ్ళు ప్రారంభించబడినవి.

రైతులు, యువకులకు రక్షణమంత్రి ఉద్బోధ

బరమతి (మహారాష్ట్ర), మే 11 దేశరక్షణ, అర్థిక సౌభాగ్యం యువకులు, రైతులు కృషిపైన ఆధారపడి వున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు గుర్తుకు తెచ్చారు.

యువజన కాంగ్రెసు, పూనా జిల్లాలోని కాటక ప్రాంతాల రైతుల సమస్యలపై సమావేశంలో మాట్లాడుతూ వారు ప్రభుత్వ సహాయానికి చేతులుచాచే అలవాటును మానుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వీరాటికి ఒకే పంటను పండించేందుకు రైతులు వివిధ కాలాల్లో వివిధ పంటలను పండించటంవంటి ఆర్థికంగా లాభదాయకమైన పద్ధతులకు పూనుకోవాలని వారు సూచించారు.

యువకుల సాంకేతిక నైపుణ్యాన్ని, వృత్తులు, వ్యాపారాల్లో ప్రజ్ఞను సంపాదించాలని దేశోద్ధరణకు నిర్మాణాత్మక కృషిని కూడా జరపాలని వారు ఉద్బోధించారు.

ప్రభుత్వంచే సభా హక్కుల ఉల్లంఘన

రాజ్యసభలో భూపేష్‌గుప్తా వాదం

న్యూఢిల్లీ, మే 12: భారతరక్షణ నిబంధనలపై న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయాలను చర్చలో తమ పేర్కొనకుండా సభాధ్యక్షుడు చేసి, ఆ విషయంపై భారతప్రభుత్వం తమ అభిప్రాయాన్ని పత్రికలద్వారా వెల్లడించడము సభాహక్కులను ఉల్లంఘించడమేనని రాజ్యసభలో కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త నిన్న వాదించాడు.

న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయంపై అధికారపక్షానికి సంబంధించి స్థానికత్రికలో ప్రచురితమైన ఒక వార్తను ప్రభూపేష్‌గుప్త పేర్కొనగా, ఆవార్త ఎంతవరకు నిజమో కనుక్కొనేందుకు వివరణ జరిపించవలసిందిగాను, తదుపరి ఆ వార్తను విషయాన్ని హక్కులనంమానికి నివేదించవలసిందిగాను సభాధ్యక్షులు శ్రీ గుప్తాను కోరారు.

మూడవపంట వరిసాగు: కేరళలో ప్రచారం

తిరువేంద్రం, మే 10: తిరువేంద్రం జిల్లా అతియన్నూర్ డెవలప్‌మెంట్ బ్లాకులో ప్రప్రథమంగా వరి మూడవపంట సాగుచేశారు.

అధికోత్పత్తి దృష్ట్యా బ్లాకు ఉద్యోగుల ప్రోద్బలంతో రైతులు 140 ఎకరాల్లో యీ మూడవపంట పండించారు.

ఒరిస్సాలో బియ్యంధరలు విపరీతంగా పెరుగుదల

బాలసోర్ జిల్లాలో ఆకలిచావులు

కటక్, మే 11: బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతూ వుండటం, వరదలు, అవర్షాలవల్ల సుమారు 30 లక్షల ఎకరాల ప్రాంతంలో పంటలు పాడవటం మూలాన ఒరిస్సాలో ఆహార పరిస్థితి తీవ్రమవుతున్నట్టు కనిపిస్తున్నది.

దీనికితోడు స్వేచ్ఛామండలం సదస్యత్రికింద వ్యాపారులు బియ్యాన్ని విపరీతంగా ఎగుమతి చేస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వం 62,000 టన్నుల సరకును నిల్వచేసింది. అయినా అది రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అంచనా 75,000 టన్నుల కన్నా చాలాతక్కువ.

ఈ ఆహార పరిస్థితిని ఎదుర్కొనటానికి రాష్ట్ర ప్రభుత్వం 850 చిల్లర దుకాణాలను తెరిచింది. అవసరమైతే మరికొన్నిటిని తెరుస్తుంది. ఆహారపరిస్థితి అత్యంత విషమంగాఉన్న బలసోర్ జిల్లా పట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారు.

చిల్లర దుకాణాల్లో బియ్యంతోపాటు గోధుమలను కూడా అమ్మి గోధుమల వాడకాన్ని ప్రచారం లోనికి తేవటానికి కృషి చేస్తున్నారు. బియ్యం, వరిని రాష్ట్రంలో వివిధప్రాంతాలకు తరలించటానికి వేగవంతు కొఱవడివున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో ఈ సమస్య మరీ అధికంగా ఉన్నది. ఒరిస్సాలో సుమారు 120 బియ్యం మిల్లులు మూసివేయబడే స్థితిలో ఉన్నాయి.

బలసోరు జిల్లాలో వస్తులవల్ల ముగ్గురు మరణించారని ఒరిస్సా పి. ఎస్. పి. నాయకుడు శ్రీ రవీంద్ర మోహన్‌దాస్ ఆరోపించారు. రాష్ట్రంనుండి బియ్యం ఎగుమతి కాకుండా తక్షణం నిషేధించాలని వారుకోరారు. (నాఫెన్.)

పెనుగాలిలో అరటిమామిడి తోటలకు నష్టం

నెల్లూరు, మే 12: మొన్న ఉదయం ఒక్కడ జిల్లా ప్రాంతాలలో పెనుగాలివీచి ఫలితంగా అరటి మామిడితోటలకు చాలా నష్టము కలిగినట్లు తెలుస్తోంది. గాలి దెబ్బకు మరణం బెంగళూరు లోడ్డులో పోతుండిన ఒక లారీలోడ్డు ప్రక్కన ఒక గుంటలో పడిందని తెలుస్తున్నది.



కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మే 7 వ తేదీన మద్రాసు వచ్చినప్పుడు మద్రాసు స్టూడియోలనుంచి జరిగే సంగీత ప్రసార కార్యక్రమాన్ని స్టేషన్ డైరెక్టరు శ్రీ దీక్షిత్ ప్రభృతులతో కలిసి గమనించారు.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వంప్రతిపాదన

పాక్ అధ్యక్షుడు ఆయూబ్ మౌనం

ఢాక్కా, మే 12: కాశ్మీరు వివాద పరిష్కారానికి మధ్యవర్తిని నియమించాలనే ప్రతిపాదనపై ఇప్పుడప్పుడే ఎటువంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చజాలనని నేడిక్కడ పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ పునరుద్ఘాటించారు.

నేపాల్ పర్యటన పూర్తి చేసుకుని వారు నిదేశాంగమంత్రి శ్రీ భుట్టోతోపాటు నేడు ఢాక్కా చేరుకున్నారు. విలేకరాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ ఆయూబ్‌ఖాన్ అనుకున్న ప్రకారం మే 15 వ తేదీనుండి ఢిల్లీలో కాశ్మీరు సమస్యపై ఆరవవరుస చర్చలు జరుగుతాయని మాత్రమే తాను చెప్పగలనని అన్నారు.

కాశ్మీరు వివాదంపై నేపాల్ అభిప్రాయం ఏమిటని ఒకరు ప్రశ్నించగా న్యాయవాదిమైన కోర్కెలవట్ల నేపాల్‌కు సానుభూతి ఉన్నదని నేపాలీయులు తమకు సంతోషంగా స్వాగతమిచ్చారని వారు తెలార్రు.

ఆచార్య భావే ఖండన

కలకత్తా, మే 11: కాశ్మీరు విభజనోద్దేశాన్ని ఆచార్య వినోబా భావే నేడు ఖండించారు.

ఇదటికి సుమారు తొమ్మిది మైళ్ళ దూరములో ఉన్న ఉత్తరపరలో ఒక ప్రార్థనా సమావేశంలో మాట్లాడుతూ వారు వేర్పాటువాదులకు లెటసినదల్లా విభజించటమేనని అన్నారు. ఆ విధంగానే భారత్, కొరియా, జర్మనీ విభజింపబడ్డాయి. కాంగోకూడా చీలి లయ్యేవిధంగావున్నది. కాశ్మీరు విభజన గురించి మాటలు వినవస్తున్నాయని మన దృక్పథం విశాలం కావలసిన అగత్యం ఏర్పడిందని వినోబాజీ అన్నారు.

బెంగాల్ విభజనవల్ల కలిగిన లభమేమీ లేదని ఆహోర్బత్తి తుగ్గడలకు అది దారి తీసిందని వారన్నారు.

పాక్ నేపాల్ దౌత్య సంబంధాలు

ఆయూబ్ ప్రకటన

కాట్మండు, మే 11; పాకిస్థాన్, నేపాల్ దేశాల త్వరలో పరస్పరం దౌత్య ప్రతినిధి వర్గాలను పంపుకుంటాయనీ, యికముందు ఉభయదేశాల పరస్పరం స్నేహపూర్వకంగా ప్రతినిధివర్గాల పంపుకోవడానికి యిది దోహదంచేస్తుందని పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ నిన్న యిక్కడ పకటించారు. అయితే యీ దౌత్య ప్రతినిధివర్గాల హోదా ఏమిటో శ్రీ ఆయూబ్ చెప్పలేదు.

అంతకు యిందు శ్రీ ఆయూబ్‌ఖాన్ 'అతిథి గృహం'లో నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు డా॥ తులసీగిరి 45 నిముషాలపేపు, ఉభయ దేశాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో కూడా వీరి సమావేశానికి హాజరయినట్టు తెలుస్తున్నది.

సమావేశానంతరము డా॥ తులసీగిరి, పాకిస్థాన్ పత్రికావిలేఖరితో మాట్లాడుతూ, నేపాల్‌లో పాకిస్థానీలు పెట్టుబడి పెట్టడాన్ని ప్రోత్సహించేందుకు వారికి పన్ను రాయితీలు యిచ్చేందుకు, వారికి లాభాం చెల్లింపుకు అనుమతి యిచ్చేందుకు నేపాల్ సిద్ధపడినదని చెప్పారు. నేపాల్ పారిశ్రామికరంగంలో విదేశీ ద్రవ్యం పెట్టుబడిని ప్రోత్సహించేందుకు నేపాల్ చాలా ఆతురతగా వున్నదని డా. తులసీగిరి చెప్పారు.

నేపాల్ జాతీయ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ విశ్వేశ్వర ధుఫాన కూడా శ్రీ ఆయూబ్‌ను కలుసుకొని 45 నిముషాలపేపు సంప్రతించారు.

నేపాల్‌తోటి మన హిత సంబంధాలను పెంపొందించుకోవటమే శ్రీ ఆయూబ్‌ఖాన్ పర్యటన ముఖ్యోద్దేశమని, ఉభయదేశాలకు సంబంధించిన ప్రాంత పరిస్థితి గూర్చి తమ అభిప్రాయాన్ని శ్రీ ఆయూబ్‌ఖాన్ తెలుపుండవచ్చని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

కామకోటి పీఠాధిపతి 71 వ జన్మదినోత్సవం

రామనాథపురం, మే 12: కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులవారి 71 వ జన్మదినోత్సవం మొన్న రామేశ్వరంలో నూతనంగా నిర్మించిన శంకర మంటపములో జరుపబడినది. ఈ సందర్భంగా మంటపములోని శ్రీ ఆదిశంకరుల, తదితర దేవుళ్ల విగ్రహాలకు ఆరతి ఎత్తి ప్రత్యేకంగా పూజలు జరిగాయి. భక్తులు శ్రీరామనాథస్వామికి అర్చనలు చేయడానికి ప్రత్యేక నిర్వాట్టు చేయబడిన విస్తరాను, బొంబాయి, తదితర చోట్లనుండి వచ్చిన భక్తులందరు మవసరి పూజచేశారు. 70 మంది ముత్తైదువులకు చీరెలు యిచ్చారు. 17 మంది బ్రాహ్మణ బాలురకు ధర్మంగా ఉపనయనము జరిపించారు.

సేతువు దగ్గర స్నానముచేసి శ్రీ శంకరాచార్యులు రాగానే, వారి ఆలయ మర్యాదలతో స్వాగతమిచ్చి, శంకరమంటపానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మహామహోపాధ్యాయ శ్రీ కె. ఎస్. మహాదేవశాస్త్రి శ్రీ శంకరాచార్యులవారు బంగారు ఉంగరము, కశ్మీరు శాలువా బహూకరించారు.

వార్సాలో భారత శాంతి యాత్రికులు

వార్సా, మే 11: మాస్కోనుండి వాషింగ్టన్ వెళ్ళే మార్గంలో భారతశాంతి యాత్రికులు, శ్రీ ఈ. పి. మీనన్, శ్రీ ఎస్. కుమార్ నిన్న వార్సాను చేరుకున్నారు. రాయభీకరణను కోరి వారి పాదయాత్రకు పూనుకున్నారు. వార్సాలో వారు పోలిష్ శాంతి సంఘం అతిథులుగా ఉన్నారు.

పోలెండు ప్రభుత్వ ఉపాధ్యక్షులలో ఒకరైన ప్రో. ఎస్. కుల్జెన్‌స్కీని వారు నిన్న రాత్రి కలుసుకున్నారు.

హిందీకి ప్రతిఘటన మొరార్జీ విచారం

పాంజిర్ మే 11: కొన్ని ప్రాంతాల హిందీని బలవంతంగా నున్నందుకు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ విచారణ ప్రకటించారు

భాష, తదితర విషయాలపై కొందరు వివాదానికి దిగటం దురదృష్టకరమన్నారు.

రాష్ట్రవార్తలు

రెడ్‌క్రాస్‌సంస్థ శతవార్షికోత్సవం

ఏలూరులో

ఏలూరు, మే 8: రెడ్‌క్రాస్ సంస్థ శతసంవత్సరోత్సవం ఈసాయంకాలం పురపాలక సంఘభవనంలో జిల్లాకలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్‌గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ నాయర్‌గారు ఈ సంస్థప్రారంభించిన దారిగా ప్రపంచంలో అన్నిచోటా చేస్తున్న సేవనుగురించి, ముఖ్యంగా చైనాలో జరిగిన పోరాటంలో మన భారత రెడ్‌క్రాస్ సంస్థ వహించిన ప్రముఖపాత్రనుగురించి వివరించారు.

ఈ సంస్థతరఫున ప. గోదావరి జిల్లాశాఖ కూడా అనల్పమైన సేవచేసిందని, హైదరాబాదు తరువాత ప. గోదావరిశాఖ రెండవదిగా వచ్చిందని, ఈ జిల్లాశాఖను శ్రీ కట్టాసుబ్బారావుగారు పెట్టనికోటగా నిలిచి అపారసేవ చేశారని అన్నారు. డా॥ దుగ్గిరాల రాజశేఖరరావు, డా॥ అంకరామారావు గార్లు కూడా ఉపన్యసించారు. (స్వ. వి.)

స్వాతితిరుణాల్ వర్ధంతి

ఏలూరు, మే 8: కర్ణాటక సంగీతమునకు అపారసేవచేసిన శ్రీ స్వాతితిరుణాల్ 150 వర్ధంతి, స్థానిక త్యాగరాయనవరాత్రి కళాక్షేత్రంహాలులో శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారి అధ్యక్షతను జరిగింది. సభా కార్యదర్శి శ్రీ కం భంమెట్టు వెంకటసుబ్బారావుగారు అధ్యక్షులకి, శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మగారికి స్వాగతం తెలిపారు.

శ్రీ శేషయ్య తన ప్రవచనంలో సంగీత నాటక అకాడమీవారు సమస్తరాష్ట్రం అన్నికళలకు తలా పిడికెడు భిక్షమాత్రం ఇస్తున్నారు. అట్లుగాక సంగీతకళకుమాత్రం ఒక లక్షకేటాయించి, దాని, ఇట్టి సభలకు వారు ఇచ్చేవే మొత్తము నకు సరియగు మొత్తమును గ్రాంటుగా మంజూరుచేస్తే, ఈ సభలు ప్రజాసామ్యంలో శాస్త్రీయ సంగీతమునట్టి అభిరుచి పెంపొందించడం, తద్వారా కళాభివృద్ధి జరుగగలదు. అగాక పెద్ద దేవస్థానములు, తమవద్ద సంగీత పండితులను ఆస్థానవిద్వాంసులుగా నియమించడం, సంగీతకచేరీల ఏర్పాటు చేయించడంవల్లకూడా ఈ కళకు ప్రోత్సాహమివ్వవచ్చును అన్నారు.

శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మ గారు శ్రీ స్వాతితిరుణాల్ బహుముఖ సంగీత కళాసాగర్భాన్ని గురించి వివరించారు. అనంతరం కుమారి శ్రీరంగం గోపాలరత్నంగారి పాటకచేరి జరిగింది. (స్వ. వి.)

గాకినాడలో సక్రమంగా చక్కెర పంపిణీ

తహసిల్దారు చర్యలు

కాకినాడ, మే 12: పంచదారను సక్రమంగా పట్టణవాసులకు పంపిణీచేసేందుకు, చెక్కెర విక్రయశాలలో అక్రమాలను అరికట్టేందుకు స్థానిక తహసిల్దారు చర్యలు తీసుకున్నారు.

పట్టణంలో 12 చోట్ల పెట్టెలుపెట్టినారు. చెక్కెర విక్రయం నియమమై ప్రయత్నాలు చేయడంచేసినారు కాగితంపై వ్రాసి ఆ పెట్టెల్లో వేసారట. చెక్కెర పంపిణీలో సంసమవిరోధాలను నట్టించేందుకు ఆ పత్రాలై పుండవలసిందిగా వ్రాయడము చేయవలసిందని మున్సిపాలిటీవారిని కోరడమైనది హోటళ్ళకు, పెళ్లిళ్ళవార్లకు ప్రత్యేకంగా చెక్కెరకోటాలు కేటాయించడమైనది. (స్వ. వి.)

నందపూడిలో వేదశాస్త్ర ప్రవర్థక సభలు:

ముంగండ, మే 8: గోదావరి మండల వేదశాస్త్ర ప్రవర్థకసభ ఏకాదశ వార్షికోత్సవములు ఇచ్చటకు సూడుమైళ్ళ దూరంలోగల నందపూడి గ్రామంలో జరిగాయి. శ్రీ తాతా కామేశ్వరశర్మ అధ్యక్షత వహించారు. ఈసభలకు ఉభయగోదావరి జిల్లాలనుండి ప్రతినిధులు; పండితులు; వేదశాస్త్ర స్మార్త పరీక్షాధ్యక్షులు వచ్చారు. ఈ సభలో ముఖ్యపరీక్షాధికారులు (శ్రీ లంక సౌలక్ష్మీ రామశాస్త్రి సోదరులు సమక్షంలో వేద, శాస్త్ర, స్మార్త, కక్షలయందు విద్యార్థి 1 కి రూ. 100 చొప్పున అర్హతల ననుసరించి 37 గురు పరీక్షాధ్యక్షులకు విద్యాకాలిక వేతనములు ఇచ్చారు. "వేద, శాస్త్ర రక్షణావశ్యకత"ను గూర్చి సర్వశ్రీ బులుసు అప్పన్నశాస్త్రి; దర్భా సర్వేశ్వర శాస్త్రి; భమిడిపాటి యజ్ఞేశ్వర సోమయాజులు; శ్రీ వాజపేయాజుల సుబ్రహ్మణ్యశాస్త్రి; జటావల్లభుల పురుషోత్తం; కొంపెల్ల సుబ్బరాయసాస్త్రి; గోరుగంతులసుబ్రహ్మణ్యశాస్త్రి ఉపన్యసించారు.

రాబోవు సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ తాతా కామేశ్వరశర్మ; ఉపాధ్యక్షులుగా; శ్రీ డొక్కా సుబ్బారావు, శ్రీ తల్లా సుబ్రహ్మణ్యం కోశాధికారిగను, కౌనుము దూరి ఆచ్యుత రామచంద్రమూర్తి; దేవరకొండ సుబ్రహ్మణ్య సూర్యనారాయణ కార్యదర్శులుగాను; సభార్పిపాటుకు 9 గురు కార్యనిర్వాహక సభ్యులు అధ్యక్షులచే నిర్ణయించబడుటకు సభవారిచే ఎకగీవంగా తీర్మానించారు. ఆ రెండురోజులలోను విచ్చేసినవారందరికి స్వాగత సభ్యుడు శ్రీ వడ్డమాని కామేశ్వరరావు అభివృద్ధిచేశారు. (స్వ. వి.)

వానపల్లి గ్రామీణబ్యాంకు

ముంగండ, మే 10: కొత్తపేటతాలూకా వానపల్లి కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు నూతన భవనానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార సచివులు శ్రీ మంతెన వెంకట సూర్యనుబ్రహ్మణ్యరాజు ప్రారంభోత్సవం చేశారు. ఆప్రాంతాలకు బ్యాంకు అధ్యక్షుడు శ్రీ డొక్కా సుబ్బారావు స్వాగతం చెప్పారు. ఆ ప్రాంతాలకు గౌరవార్థం అల్పాహారవిందు చేశారు. (స్వ. వి.)

రంగాపురం వంతెన డిశంబరునాటికి పూర్తి

(మన విలేఖరి)

కర్నూలు, మే 10: కర్నూలునుండి పైడాదానికు వేరుగు వెళ్ళేందుకు పైన మే రోడ్డు డిసెంబరునెలకు పూర్తికాగలదనీ; రంగాపురం దగ్గరవుండే కృష్ణానదిపై నిర్మిస్తున్న వంతెన జులై 11 వ ప్రారంభమగునని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

పశ్చిమ గోదావరిలో రక్షణ నిధి వసూలు

ఏలూరు, మే 7: పశ్చిమ గోదావరి జిల్లాలో మే నెల 6 వ తేదీకి రక్షణ నిధికి రు 34,06,096 లు 11,003 గ్రాముల బంగారం వసూలైంది. ఈ వివరములు తెల్పుతూ జిల్లాకలెక్టర్ శ్రీ జి.ఆర్. నాయర్ ఈ వెలాఖరులోగా రక్షణ నిధి వసూలు 50 లక్షలు పూర్తి చేయవలసిందిగా జిల్లా రక్షణ సంఘ సభ్యులను హెచ్చరించారు. (స్వ. వి.)

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50పై. 1రూ॥లేక 2 రూ॥చొప్పున ప్రతినెలా, రెండు నెలల్లో తిరిగి చెల్లించు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.



శీతలము



శీతల తరము

శీతల తమము

(గాలికోసం)

"EVEREST"
ఉత్తమ
సీలింగు ఫేను
జీ జనరల్ ఎల్క్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

GEC

TRADE MARK G.E.C. OWNED BY THE GENERAL ELECTRIC COMPANY LIMITED OF ENGLAND, PERMITTED USER - THE GENERAL ELECTRIC COMPANY OF INDIA PRIVATE LIMITED.
GEC/Q/333

చూడ ముచ్చటయినది
కాల్చుటకు నాణ్యమైనది

ఎంబెసీ

మీకు
పూర్తి సంతృప్తి నిచ్చును

- ప్రతి ప్యాకెట్టు ఫ్యాక్టరీ తాజాగా నుండును
- ప్రతి సిగరెట్టు ఉత్తమమైన వర్జీనియా పొగాకు కలిగి యుండును
- సునాయాసముగ పొగ పీల్చవచ్చును

20 సిగరెట్లు
50 పయిసలు
10 సిగరెట్లు
25 పయిసలు
2 సిగరెట్లు
5 పయిసలు

IWTE 230 ARI.

ప్రతి ఎంబెసీ ప్యాకెట్టుపైనున్న పవిత్రము గుర్తు ప్రభుత్వ రజ్జు. పి. ఉ హైన్. ఓ విల్సనారి వర్తకపు గ్యారంటీ.